ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. HVJ37

★★★★ Telephones : 74212, 74343

"ఆంధ్రజ్యోతి" చందారేట్లు

దినపత్రిక ఏజెంటుద్వారా	రు. పై.	పోస్టుద్వారా	రు. పై.	వచిత వార పత్రిక ఏజెంటుద్వారా	రు. పై	పోస్టుద్వారా	రు. పై
1 నెలకు	9-40		10-00				
3 నెలలకు	28-20		30-00	3 నెలలకు	9-75		10-40
6 నెలలకు	56-40		60-00	6 నెలలకు	19-50		20-80
12 నెలలకు	112-80		120-00	12 నెలలకు	39-00		41-60

ఆంధ్రజ్యోతి

123615

సంవుటి 17 సంచిక 346 | విజయవాడ, జూన్ 21, 1977 మంగళవారం | 6 పేజీలు 30 పైసలు

యు. పి. శాసనసభలో 283 మంది కొత్త సభ్యులు

లఖ్నో, జూన్ 20— కొత్తగా ఎన్నికైన యు. పి. ఏకవ శాసనసభలో 283 మంది కొత్తవారు. వీరిలో 142 మంది జనతావారీ వారుకాగా, 50 మంది కాంగ్రెసులు, ఐదుగురు సి. పి. ఐ. కి చెందిన వారు. 16 మంది ఇండిపెండెంట్లు.

కొత్తగా ఎన్నికైన వారిలో పదిమంది మహిళలు కాగా అందులో ఎనిమిదిమంది కొత్తవారు.

నక్సలైట్ల వధపై విచారణకు భార్గవ కమిషన్

రాష్ట్రప్రభుత్వం నియమించినట్టు ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 20— రాష్ట్రంలో నక్సలైట్ల హత్య విషయమై విచారించడానికి సుప్రీం కోర్టు రిటైర్డు న్యాయమూర్తి శ్రీ భార్గవను నియమించినట్లు నేడు ముఖ్యమంత్రి శాసన సభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ అయ్యపురెడ్డి ప్రశ్నితులు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానంపై మాట్లాడుతూ వెల్లడించారు.

నేడు ప్రశ్నోత్తరాల సమయం ముగియగానే శ్రీయుతులు అయ్యపురెడ్డి, శ్రీరామలు, ఓంకార్‌లు నక్సలైట్ల వధల విషయమై ఎర్పడిన పరిస్థితి చర్చించడానికి సభను వాయిదా వేయాలంటూ ప్రవేశపెట్టిన తీర్మానం ఆమోదించాలనీ, వద్దనీ అనే విషయమై తీవ్రవాదాలు ఉద్రిక్తత కనపడింది.

వాయిదా తీర్మానం ఆమోదించాల్సిన అవసరతపై తీర్మానం ప్రవేశపెట్టిన సభ్యులతోపాటు, దానిని సమర్థించే వారిని మాట్లాడేందుకు అనుమతించాలని సి. వి. శ్రీ. రావు, వేమూలపల్లి శ్రీకృష్ణ, వంగా సత్యనారాయణ పట్టుబట్టారు. ఇది చిరకాలంగా వస్తున్న సంప్రదాయం అని నొక్కి చెప్పారు. స్పీకర్ వారి కోర్కెను త్రోసివేస్తున్నారని, సభలోని వి.పి.ఐ. పార్టీ అందుకు విరసగా బయటకు వెళ్ళారు.

ముఖ్యమంత్రి మాట్లాడనివ్వరాదనీ, వాయిదా తీర్మానం ఆమోదిస్తేనే లేచి మాట్లాడుతానని అనుమతించాలనే వాదనకు అవాటుగా స్పీకర్ రూల్స్ చదివి ముఖ్యమంత్రిని మాట్లాడమన్నారు.

1968 నుంచి ఈనాటి వరకు నక్సలైట్ ఉద్యమం కొనసాగుతున్నదంటూ ముఖ్యమంత్రి, అనేక విషయాలు ప్రజలకు తెలియడంకోసమే శ్రీ భార్గవ కమిషన్ వేస్తున్నామని చెప్పారు.

ప్రతిపక్షం వాకౌట్

అంతకు వాయిదా తీర్మానాన్ని స్పీకర్ నిరాకరించగా, జనతా సభ్యులతోపాటు సి. వి. కె రావు, శ్రీమతి ఈశ్వరీబాయ్ వాకౌట్ చేశారు.

తార్కుండే కమిటి ప్రచురించినవి కిట్టుకథలు

తార్కుండే కమిటీవారు ప్రచురించిన పన్నెండు కొట్లు, కట్టుకథలేనని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శాసనసభలో శ్రీమతి ఈశ్వరీబాయ్ ప్రశ్నకు సమాధానంగా అన్నారు.

కన్నబిరాన్, ఓంకార్‌లు కాగితాలు పంపిస్తే కాదుకుండే ఢిల్లీలోవుండి ప్రచురించాడుగాని, అసలు ఇక్కడకు రాలేదని ముఖ్యమంత్రి చెప్పారు. 1968 నుంచి నక్సలైట్లు ఎంతమందో హతమార్చారు వారి కుటుంబాలకు సానుభూతి అయినా చూపక ఎందుకు హడుకున్నారని శ్రీ వెంగళరావు ప్రశ్నించారు.

ముఖ్యమంత్రి మాటలకు శ్రీయుతులు ఓంకార్, శ్రీరాములు, జైపాల్ రెడ్డి అభ్యంతరం తెలిపారు.

తొలుత ముఖ్యమంత్రి తమ సమాధానంలో 1975 మే నెల మూడవ వారంలో గుంటూరుజిల్లా చెరుకుపల్లి పోలీసు స్టేషనుపై ఆతివాదులు దాడిచేసినప్పుడు ఒక పోలీసు చనిపోయాడని, ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారని, 18 మందిని అరెస్టు చేశారని, 10 మస్కెట్లు, 20 రౌండ్ల మందుసామగ్రి అపహరించినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

పోలీసు కానిస్టేబుళ్ళ కుటుంబాలకు ఇచ్చిన సహాయాన్ని వివరించారు.

పర్చూరులో ఇళ్ళపై దాడిచేసి చాలా మందిని పోలీసులు చంపారని శ్రీమతి ఈశ్వరీబాయ్ అరోపించారు.

బాధలు పెడుతున్నారని శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ చెప్పగా, అలాంటిదేదైనా వుంటే చర్యతీసుకొంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

రాజకీయ పందిళ్ళింగా చనిపోయిన వారిచరిత్రలు చదివారు శ్రీయుతులు అయ్యపురెడ్డి, ముఖ్యమంత్రి సమాధానంగా, ఆట్లూరి మల్లిఖార్జునరావు, బుడుగు జయరావు, మలకన్న, రత్నం, సూర్యవర్మ, ఇంతా కృష్ణారెడ్డి, సంఘర్షణలలో చనిపోయారని, ఇద్దరు ఎవరికో వున్నారని చెప్పారు.

చనిపోయిన వారి శవాలు వారి కుటుంబాలకు అప్పగించారా, శవ ఎంచాయకి జరిగిందా తొలి వివేక ఎవైంది అని శ్రీ అయ్యపురెడ్డి గుచ్చిగుచ్చి అడిగాడు.

మెజిస్టీరియల్ విచారణ జరిగినవి వారి పేర్లు కావాలంటే సమయాత వెల్లడిస్తామని మాత్రమే ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.



కేంద్ర మంత్రి మండలి సభ్యుడుగా శ్రీ సూరత్‌సింగ్ బర్నాలా చేత తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి ప్రమాణ స్వీకారం చేయిస్తున్నప్పటి చిత్రం.

అయిదు కోట్ల పెట్టుబడితో సాలూరులో గిరిజన సహకార జనపనార ఫ్యాక్టరీ

—శాసనసభలో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 20— గిరిజన సహకార జనపనార ఫ్యాక్టరీ అయిదుకోట్ల రూపాయల పెట్టుబడితో రాష్ట్ర ప్రభుత్వమే సాలూరులో ఏర్పాటుచేయనున్నదని ముఖ్యమంత్రి నేడు శ్రీ వి. నరసింహారావు, శ్రీ ఎస్. లోకనాథం నాయుడు, శ్రీ కె. ఎస్. ఎస్. శాస్త్రుల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తొలుత అనుకున్నట్టు ఆ ప్రాంతంలో గిరిజనులు గానీ, మరెవరుగానీ బట్టల పెట్టుబడికి సిద్ధంగాలేరని, ఒక్క రూపాయి కూడా వసూలుకాలేదని, అనుమతి ఎత్తివేయడం కూడా ముగిసిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇప్పుడు పరిశ్రమల శాఖ ఈ కార్యక్రమాన్ని చేపడుతుందని ఆయన అన్నారు.

శ్రీశైలంప్రాజెక్టు నిర్మాణంవల్ల మునిగిపోయే దేవాలయాల పరయమై, ఇన్నాళ్ళుగా కాని నిర్మాణం కొన్ని సిఫారసులు చేసిందని, ప్రభుత్వం వాటిని పరిశీలిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పొక్కాలరావు నేడు శ్రీ పి. వి. రమణ ప్రశ్నకు జవాబు చెప్పారు. ఈ దేవాలయాల రక్షణకు 102 లక్షల రూపాయలు ఖర్చుకాగలదని, మొత్తం మీద ఈ విషయంలో కొంత జాప్యం జరిగినమాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు.

హైదరాబాద్‌లో నోబుల్ ఎస్టేట్‌కు పిల్లల్ద్రవ్యసహాయంతో అలంపూరం దేవాలయ ప్రాకారాలను తరలించాలనే ప్రతిపాదన పరిశీలనమాత్రమే జరుగుతోందని మంత్రి చెప్పారు.

రాష్ట్ర విద్యుత్శక్తి మండలిలో ఏవి చేస్తున్న వర్క్ మెన్‌కు, వాన్‌వర్క్ మెన్‌కు గత మార్చి 14వ తేదీ నుంచి వేతనాలు పరిశీలించడం జరిగిందనీ, దీనివల్ల 6.5 కోట్ల రూపాయలు సాధారణ అదనంగా ఖర్చు అవుతుందనీ మంత్రి శ్రీ రాజారాం నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వంగా సత్యనారాయణకు సమాధానంగా పేర్కొన్నారు. పరిశీలించిన వేతనాల వర్క్‌మెన్‌కు 1974 ఎప్రిల్ నుంచీ, వాన్ వర్క్‌మెన్‌కు 1974 మే నుంచి ఇస్తున్నట్టు ఆయన తెలిపారు.

చేనేత కార్మికులకు గృహాలు

రాష్ట్రంలో చేనేత కార్మికులకు తొలి దశగా నేయ్యగృహాలు నిర్మించే పథకం చేపడుతున్నట్టు, ఇందుకుగాను కేంద్రానికి ప్రాతిపదికపత్రం పంపినట్టు మంత్రి శ్రీ కె. వి. కేశవులు నేడు శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నకు ప్రత్యుత్తరం మిచ్చారు. ప్రాంతీయదాపన గాక, చేనేత సంఘాలకు సొంతభూములున్నచోట ముందుగా ఈ పథకం అమలు పరచవలసినట్టు ఆయన చెప్పారు.

"బడ్జెట్ చూశారుగా. ఈ సంవత్సరం అయినా సిగరెట్లు మానేయండి !"

"సరే, అలాగే, రోజూ ఓ సిగరెట్ తాగడం తగ్గిస్తాను బడ్జెట్ సరిపోతుంది !"

రాజ్యసభ ప్రాముఖ్యతను వివరిస్తూ విశేష సంచిక

—నేడే తాత్కాలిక రాష్ట్రపతిచే విడుదల

న్యూఢిల్లీ, జూన్ 20—రాజ్యసభ రజతోత్సవాలలో భాగంగా తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి రేపు మంగళవారం నాడు, వివిధ రాష్ట్రాల సభ్యులు చేసిన కృషిని వివరించే స్మారక సంచికను ఆవిష్కరిస్తారు.

భారత రాజ్యాంగం క్రింద 1952లో ఏర్పడిన రాజ్యసభ ఈ ఏడాది మార్చి-ఏప్రిల్ నాటికి పందవ సమావేశాన్ని పూర్తి చేసుకుంది.

"రెండవ సభ—అదనపు లెజిస్లేచర్లలో దాని స్థానం" అనే పేరుగల ఈ సంచికను రాజ్యసభ సెక్రటరీ జనరల్ శ్రీ ఎస్. ఎస్. కశేరావు సంపాదకత్వం వహించారు.

రాజ్యసభ రజతోత్సవం 101 వ సమావేశం సందర్భంగా నేడు విడుదల కానున్న 25 పైసల స్టాంపు

'కేవలం విన్నవాటిని బట్టి మాజీప్రధానిపై చర్య గైకొనబోము'

—లోక్‌సభలో శ్రీ మొరార్జీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 20—మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీపై కేవలం వినికిడి ఆధారంగా పిర్యాదుచేస్తే దాని పరయమై ప్రభుత్వం చర్య తీసుకోబోదని నేడు లోకసభలో ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ స్పష్టంచేశారు.

ఢిల్లీలోని మెహరౌలి సమీపాన శ్రీమతి గాంధీ నిర్మిస్తున్న "ఫారమ్ హౌస్" గురించి అడిగిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ శ్రీ దేశాయ్ ఇట్టి ప్రకటన చేశారు. శ్రీ దేశాయ్ ఈ విషయాన్ని స్పష్టం చేయడానికి ప్రత్యేకంగా సమయంలో జోక్యం చేసికోవలసివచ్చింది.

శ్రీ జార్జ్. పి. కరాకర్ ఈ ప్రశ్న వేశారు. శ్రీమతి గాంధీ నిర్మిస్తున్న భవనం ఆమోదిత మైనదనీ, పెట్రోలియం శాఖచుట్టూ జరిగినదా అనే అంశాన్ని ప్రభుత్వం విచారణ జరపగలదా? అని అయన అడిగారు.

ఆమె భవనం ప్లాన్‌లో కొత్తగా కొన్ని అదనపు కట్టడాలను ఒక స్విమ్మింగ్ పూల్‌ను చేర్చడం జరిగినట్టుగా ఆయన ఆరోపించారు.

శ్రీరాజు నిజాలనీ నిరాధార అనుమానపు ప్రశ్నలనీ, మాజీ ప్రధానిపై వచ్చిన అపనిందల అరోపణల ఎదయంలో ప్రభుత్వం కోయంబత్తూరు జార్జ్.

"మెతకదనంతో వ్యవహరిస్తున్నదనే అభిప్రాయం వుందని అన్నారు.

అంతట శ్రీ దేశాయ్ సమాధానమిచ్చుకొని ఇలా చెప్పారు:—

"ఇలాంటి విషయాలలో ఎవరి పైనా అనవసరంగా విసిగించకూడదు. ముఖ్యంగా మాజీ ప్రధాని విషయంలో ఇలాంటి ప్రశ్న ఉదయించినప్పుడు ఎవరికి పరిజ్ఞానం జాగరూకతతో మెలగడం అవసరం. ఎవరికో ఒకరికి ప్రాముఖ్యత చేయడమో అణచడమో చేయాలనుకోవడం జరపడం మన కర్తవ్యంగా వుంటే ధర్మం తలగకుండా చూసుకోవాలి. ఎవరి పరిశీలన అవసరమని నమ్మితే ధర్మం అట్టివారు ఉంటేగా తగిన చర్యలు తీసుకోవాలి. అలా కాకుండా మేము చర్య తీసుకోవాలనుకుంటే, వ్యక్తిగత కేసులు తీసుకోకుండా కేవలం వినికిడి ఆధారంగా ఏదో ప్రభుత్వం ఏ విషయంలోనూ చర్య తీసికోరాదు."

ఒక గొప్పవ్యక్తి

ఒక గొప్పవ్యక్తి మంచి పైవరుసకు విజయవాడకి చేస్తుంటాడు కాబట్టి ఇగ్గరు దుర్మార్గులు చెయ్యకూడదు కోయంబత్తూరు జార్జ్.

పంజాబ్ ముఖ్యమంత్రిగా శ్రీ బాదల్ ప్రమాణస్వీకారం

చండీఘర్, జూన్ 20— అకాలీదళ్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ ప్రకాశ్ సింగ్ బాదల్ నేడు పంజాబ్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

గవర్నర్ శ్రీ ఎం. ఎం. చౌధరి ఆయన చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఎ.ఐ.సి.సి. ఏర్పాటుకు ప్రభుత్వ యంత్రాంగం దుర్వినియోగంపై దర్యాప్తు

ఏంజాడ్‌లో ఇక్కడికి సమీపాన గల మట్టాపూర్ గ్రామంలోని అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశాన్ని నిర్వహించడానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం జరిపారనే అరోపణ గురించి సమగ్రమైన దర్యాప్తు జరిపించగలదని నేడు కొత్త ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్ సింగ్ బాదల్ ప్రకటించారు.

పదవీ స్వీకారం తర్వాత జరిగిన మొదటి పత్రికా విలేకరుల సమావేశంలో శ్రీ బాదల్ మాట్లాడుతూ 1975 డిసెంబరులో కాంగ్రెసు మహాసభలను ఎర్పాటు చేయడానికి అధికార పదవులను ఎంతవరకు దుర్వినియోగం చేయడం జరిగిందనే అంశాన్ని తమ ప్రభుత్వం పరిశీలన జరపగలదని, అందుకు బాధ్యులెవరో కూడా తాము నిర్ణయించగలమని తెలిపారు.

భవిష్యత్తులో అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయకుండా తమ పార్టీ తగు జాగ్రత్త వహించగలదని శ్రీ బాదల్ హామీ ఇచ్చారు. ఎ.ఐ.సి.సి. నిర్వహణ విషయంలో వచ్చిన అరోపణల గురించి ఇప్పటి వ్యవహరించి ఏదో చర్యలు జరిపించగలమని కొత్త పంజాబ్ ముఖ్యమంత్రి ప్రకటించారు.

పంజాబ్‌లో అధికారం కోల్పోయిన కాంగ్రెసువారు ప్రభుత్వం ఏర్పడిన ఇంతకుముందు ఏర్పడిన కాంగ్రెసేతర ప్రభుత్వాలకి కూడా శ్రీ బాదల్ నాయకత్వం వహించారు. 1971 జూన్ 14వ తేదీన అప్పటి కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారం నుంచి వైదొలగింది.

నేడు జరిగిన ప్రమాణ స్వీకారోత్సవానికి అకాలీలు కు, దాని మిత్రపక్షమైన జనతా పార్టీకి చెందిన శాసనసభ్యులు, రాష్ట్ర ప్రముఖులు పాల్గొని అభిమానులు హాజరయ్యారు.

పద్దెనిమిది విధాన సభ స్పీకర్ డాక్టర్ శేఖర్ కపూర్, కాంగ్రెసు ఎం. ఎల్. ఎ. లు కూడా ఈ ఉత్సవానికి వచ్చారు.

కశ్మీర్‌లో స్వేచ్ఛగా ఎన్నికల నిర్వహణ

శ్రీ చరణ్‌సింగ్ ఉద్ఘాటన

శ్రీనగర్, జూన్ 20— జమ్ము-కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛగా, సక్రమంగా జరిగేట్టు చూడాలని కేంద్రప్రభుత్వమే పాలకులలో ఏర్పాటుచేయనున్నదని ముఖ్యమంత్రి నేడు శ్రీ వి. నరసింహారావు, శ్రీ ఎస్. లోకనాథం నాయుడు, శ్రీ కె. ఎస్. ఎస్. శాస్త్రుల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

తొలుత అనుకున్నట్టు ఆ ప్రాంతంలో గిరిజనులు గానీ, మరెవరుగానీ బట్టల పెట్టుబడికి సిద్ధంగాలేరని, ఒక్క రూపాయి కూడా వసూలుకాలేదని, అనుమతి ఎత్తివేయడం కూడా ముగిసిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇప్పుడు పరిశ్రమల శాఖ ఈ కార్యక్రమాన్ని చేపడుతుందని ఆయన అన్నారు.

శ్రీశైలంప్రాజెక్టు నిర్మాణంవల్ల మునిగిపోయే దేవాలయాల పరయమై, ఇన్నాళ్ళుగా కాని నిర్మాణం కొన్ని సిఫారసులు చేసిందనీ, ప్రభుత్వం వాటిని పరిశీలిస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పొక్కాలరావు నేడు శ్రీ పి. వి. రమణ ప్రశ్నకు జవాబు చెప్పారు. ఈ దేవాలయాల రక్షణకు 102 లక్షల రూపాయలు ఖర్చుకాగలదనీ, మొత్తం మీద ఈ విషయంలో కొంత జాప్యం జరిగినమాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు.

హైదరాబాద్‌లో నోబుల్ ఎస్టేట్‌కు పిల్లల్ద్రవ్యసహాయంతో అలంపూరం దేవాలయ ప్రాకారాలను తరలించాలనే ప్రతిపాదన పరిశీలనమాత్రమే జరుగుతోందని మంత్రి వెల్లడించారు.

రాష్ట్ర విద్యుత్శక్తి మండలిలో ఏవి చేస్తున్న వర్క్ మెన్‌కు, వాన్‌వర్క్ మెన్‌కు గత మార్చి 14వ తేదీ నుంచి వేతనాలు పరిశీలించడం జరిగిందనీ, దీనివల్ల 6.5 కోట్ల రూపాయలు సాధారణ అదనంగా ఖర్చు అవుతుందనీ మంత్రి శ్రీ రాజారాం నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ వంగా సత్యనారాయణకు సమాధానంగా పేర్కొన్నారు. పరిశీలించిన వేతనాల వర్క్‌మెన్‌కు 1974 ఎప్రిల్ నుంచీ, వాన్ వర్క్‌మెన్‌కు 1974 మే నుంచి ఇస్తున్నట్టు ఆయన తెలిపారు.

జమ్మూ-కాశ్మీర్‌లో ఎన్నికలు వాయిదాపడే అవకాశం

—కేంద్ర హోం మంత్రి సూచన

శ్రీనగర్, జూన్ 20— జమ్ము-కాశ్మీర్ రాష్ట్రంలో ఎన్నికలు నిష్పక్షపాతంగా సమర్థవంతంగా జరగడానికి హామీగా సాధ్యమైన అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని కేంద్ర హోం మంత్రి శ్రీ చరణ్ సింగ్ నేడు తిరిగి హామీ ఇచ్చారు.

జమ్ముకు బయలుదేరివెళ్ళే ముందు విలేకరులతో మాట్లాడుతూ పట్టాన్ని గట్టిగా అమలుజరుపవలసిందని అధికారులను ఆదేశించినట్టు తెలియచేశారు.

వాస్తవంగా సరాలకు బాధ్యులైన వారిని కర్తవ్యభ్రష్టులుగా అణచివేయవలసి, జైళ్ళలో నిర్బంధించవలసి చెప్పినట్టు కూడా శ్రీ చరణ్ సింగ్ తెలియజేశారు.

ఇటీవల ఎన్నికలు జరిగిన ఇతరరాష్ట్రాలలోకంటే, ఇక్కడ వాతావరణం మరింత అధ్వాన్నంగా వున్న దృష్ట్యా రాష్ట్రంలో ఎన్నికలు వాయిదా పడవలసిన అవసరం వుందని కేంద్ర హోం మంత్రి సూచన ప్రాయంగా చెప్పారు.

అయితే, ఆ విషయం గురించి ఆలోచించడం గానీ, ఒక అభిప్రాయం ఏర్పరచుకోవడంగానీ ఇంకా వరకు చేయలేదని ఆయన అన్నారు.

ఆ విషయం గురించి ఆలోచించి, ఎన్నికల కమిషన్ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్ళవలసిన బాధ్యత గవర్నరుదనీ, ఆయన సలహాదారుడనీ అని శ్రీ చరణ్ సింగ్ చెప్పారు.

పోలీసులు చర్య తీసుకోవడంలేదనీ, పాక్షిక వైఖరి అవలంబిస్తున్నారని వచ్చిన ఆరోపణలను పోలీసుల దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. ఆ ఆరోపణలను వారు ఖండించారని కేంద్ర మంత్రి చెప్పారు.

శాంతియుత వాతావరణాన్ని కాపాడడానికి ప్రత్యర్థి గ్రూపులు తమ వద్దకు దార్లమ పెద్ద సంఖ్యలో ఒక చోటనుండి మరొకచోటకు తీసుకువెళ్ళడం నిలిపివేయవచ్చుగదా అని ఒక విలేకరి సూచించగా, ఆ విషయం పోలీసు వ్యవస్థకి వచ్చిందనీ, అందుకు తగిన చర్యలను గురించి ఆలోచిస్తున్నారని శ్రీ చరణ్ సింగ్ చెప్పారు.

పారిస్‌లో బ్రెజ్నెవ్ వ్యతిరేక ప్రదర్శనలు

పారిస్, జూన్ 20 — సుమారు 100 మంది వామపక్షీయులు గతరాత్రి సోవియట్ నాయకుడు లియోనిడ్ బ్రెజ్నెవ్ మూడు రోజుల పర్యటన కొనం ఇన్న యిక్కడకు వచ్చినప్పుడు వ్యతిరేక ప్రదర్శనలు జరిపారు.

ఆ ప్రదర్శకులు కమ్యూనిస్టు అనుకూలురనీ, అయితే సోవియట్ వ్యతిరేకులనీ ప్రత్యక్ష సాక్షి ఒకరు చెప్పారు. ప్రదర్శనలు శాంతియుతంగా జరిగాయి దౌర్జన్యకరమైన సంఘటనలు ఏవీజరుగలేదు.

ఆత్మీయకస్థితి కాలంలో టీచర్లపై అత్యాచారాలు

—పరిశీలనకు రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 20— అత్యవసరస్థితి కాలంలో టీచర్లు, ప్రొఫెసర్లపై జరిగిన అత్యాచారాలు, అవకతవకల సమస్యలను సమీక్షించి, సత్వరం పరిష్కారపర్యవేక్షణ కొనవలసిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీచేసింది.

ఈ విషయాన్ని విద్యామంత్రి డాక్టరు పి. వి. నరసింహారావు నేడు లోక్‌సభలో డాక్టర్ వసంత్ కుమార్ పండిట్ ప్రధాన ప్రశ్నపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ తెలియజేశారు.

పర్యవసానాలు కేసులను ప్రభుత్వం పరిశీలిస్తే, అటువంటి రాష్ట్రాలలోని ప్రజా ప్రభుత్వాలు ముందుకుతీసుకుపోవలసి అయిన చెప్పారు.

ఉద్యోగులకు నియంత్రణ అవసరమైన విద్యా సంస్థలలో తీసుకురావడానికి కొందరు రిటైర్డ్ టీచర్లు ఎగగొట్టడం దర్యాప్తులకు లోబడినట్టు కొందరు సభ్యులు తెలిపారు.

అత్యవసరస్థితి కాలంలో ఎగ సాధించిన చర్యలు కొనసాగుతున్నాయి ప్రొఫెసర్లను తిరిగి తీసుకోవలసిందిగా కేంద్రప్రభుత్వం ఆదేశాలు. కేంద్రం అధీనంలోని విద్యా సంస్థలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు డాక్టరు పండిట్ చెప్పారు.

విద్యుత్తు కొరతవల్ల సిమెంటు ఉత్పత్తి తగ్గుదల

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 20— విద్యుత్ కొరతవల్ల రాష్ట్రంలో సిమెంటు ఉత్పత్తి తగ్గడం జరిగిందనీ, ఉత్పత్తి అయిన సిమెంటులోచాలా భాగాన్ని రాష్ట్రంలో భారీ ప్రాజెక్టుల నిర్మాణానికి వినియోగించడంవల్ల, మార్కెట్‌లో సిమెంటు కొరత కలిగించిందనీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసనసభలో తెలిపారు.

కాంగ్రెసు సభ్యులు శ్రీ నల్లపురెడ్డి పిచ్చమాలు రెడ్డి ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ, ఇకముందు బొగ్గు పరిశ్రమలను ప్రైవేటు వినియోగదారులకు సిమెంటు కొరతగా లభిస్తుందనీ హామీ ఇచ్చారు.

గత మార్చి నెల నుంచి పోలంపాడు, శ్రీశైలం, గోదావరి బరాజ్, నాగార్జునసాగర్ కాలువల నిర్మాణం సవరి మందకుగా చేపడుతుండడంవల్ల, ఉత్పత్తి అయిన సిమెంటును తరలించడం జరిగిందనీ ముఖ్యమంత్రి వివరించారు.

ఒరిస్సా జనతా పార్టీ అధ్యక్షుడుగా శ్రీ బిజూ పట్నాయక్ రాజీనామా

భువనేశ్వర్, జూన్ 20 — జనతా పార్టీ ఒరిస్సా శాఖ అధ్యక్షులనీ కేంద్ర ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ బిజూ పట్నాయక్ రాజీనామా చేశారు.

ఆయన ఒక పత్రికా ప్రకటన చేస్తూ, పార్టీ పనికి తాను ఎక్కువ కాలం వెచ్చించలేనందువల్ల, రాష్ట్ర జనతాపార్టీ కొత్త అధ్యక్షుడు ఎన్నిక జరిగేంతవరకు శాసన సభ్యుడు శ్రీ విశ్వనాథ్ పండితను ఆ పదవిలో వుండమన్నట్టు చెప్పారు.

ఈ విషయాన్ని సమీపభవిష్యత్తులో పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ బిజూ పట్నాయక్ పత్రికలవారికి తెలియజేశారు.

జనతాపార్టీ శాసనసభ్యుల సమావేశం

కొత్తగా ఎన్నికైన జనతాపార్టీ శాసన సభ్యులు నేడు సమావేశమై రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విషయం పార్టీ నాయకుని ఎకగ్రీవంగా ఎన్నుకోవాలని నిర్ణయించారు.

శాసన మండలికి అధ్యక్షవర్గం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 20 — శాసన మండలి అధ్యక్షులు మండలికి ఈ క్రింది నలుగురు సభ్యులను నియమిస్తూ అధ్యక్షుడు శ్రీనివాస్ వెంకట సుబ్బయ్య ఈ ఉదయం ఒక ప్రకటన చేశారు.

ఈ బడ్జెట్ 28వ సమావేశ కాలానికి శ్రీయుతులు వీరమావేని వెంకట నారాయణ, కె. రోశయ్య, జూపూడి యజ్ఞనారాయణ, శ్రీమతి సుమిత్రాదేవి ఈ అధ్యక్షమండలిలో వుంటారు.

ఈ విషయాన్ని సమావేశానంతరం పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ బిజూ పట్నాయక్ పత్రికలవారికి తెలియజేశారు.

ఆత్మీయకస్థితి కాలంలో టీచర్లపై అత్యాచారాలు

—పరిశీలనకు రాష్ట్రాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, జూన్ 20— అత్యవసరస్థితి కాలంలో టీచర్లు, ప్రొఫెసర్లపై జరిగిన అత్యాచారాలు, అవకతవకల సమస్యలను సమీక్షించి, సత్వరం పరిష్కారపర్యవేక్షణ కొనవలసిందిగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీచేసింది.

ఈ విషయాన్ని విద్యామంత్రి డాక్టరు పి. వి. నరసింహారావు నేడు లోక్‌సభలో డాక్టర్ వసంత్ కుమార్ పండిట్ ప్రధాన ప్రశ్నపై వచ్చిన అనుబంధ ప్రశ్నలకు జవాబిస్తూ తెలియజేశారు.

పర్యవసానాలు కేసులను ప్రభుత్వం పరిశీలిస్తే, అటువంటి రాష్ట్రాలలోని ప్రజా ప్రభుత్వాలు ముందుకుతీసుకుపోవలసి అయిన చెప్పారు.

ఉద్యోగులకు నియంత్రణ అవసరమైన విద్యా సంస్థలలో తీసుకురావడానికి కొందరు రిటైర్డ్ టీచర్లు ఎగగొట్టడం దర్యాప్తులకు లోబడినట్టు కొందరు సభ్యులు తెలిపారు.

అత్యవసరస్థితి కాలంలో ఎగ సాధించిన చర్యలు కొనసాగుతున్నాయి ప్రొఫెసర్లను తిరిగి తీసుకోవలసిందిగా కేంద్రప్రభుత్వం ఆదేశాలు. కేంద్రం అధీనంలోని విద్యా సంస్థలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు డాక్టరు పండిట్ చెప్పారు.

విశాఖపట్నం నుంచి పోలవరం

విశాఖపట్నం అనే లోటు నూరు రూపాయల దొంగ కరెన్సీ నోట్లను ముద్రించడానికి ప్రయత్నిస్తున్న కొందరుగుగుకి కూడిన ఒక ముఠాను పోలీసులు పట్టుకొన్నట్టు వెంగళరావు వార్త.

మార్క్సిస్టువార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం ప్రారంభం

కలకత్తా, జూన్ 20— వివిధ రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికల ఫలితాల దృష్ట్యా ఎర్పడిన రాజకీయ పరిస్థితి గురించి చర్చించడానికి మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో నేడు రోజుల సమావేశం నిన్న ఇక్కడి ప్

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

రాష్ట్రపతి పదవికి అభ్యర్థి

వివిధ రాష్ట్రాలలో అసెంబ్లీల ఎన్నికలు పూర్తిఅయినాయి. మరికొద్ది రోజులలో ఆయా రాష్ట్రాలలో నూతన మంత్రివర్గాలు కూడా ఏర్పడనున్నాయి. దీనితో, ఇక మిగిలిన ఒకే ఒక పెద్ద సమస్య రాష్ట్రపతి పదవికి జరగవలసిన ఎన్నిక.

నిజానికి, ఇటీవల జనతా ప్రభుత్వం తొమ్మిది రాష్ట్రాలలో ఒకేసారిగా అసెంబ్లీలను రద్దుచేసి తిరిగి ఎన్నికలు జరిపించడానికి ఒక ముఖ్యకారణం రాష్ట్రపతి పదవికి జరగవలసిన ఎన్నికేనన్న విషయం అందరికి తెలిసినదే.

రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి పదవి ఎన్నికలో ఓటు చేయవలసిన ఎలక్టరల్ కాలేజ్ పార్లమెంటు సభ్యులతోను, రాష్ట్రశాసనసభలలో ఎన్నికైన సభ్యులతోను ఏర్పడుతుంది.

అయితే, మార్చినాటి లోక్‌సభ ఎన్నికల తర్వాత లోక్‌సభలో జనతా పార్టీకి మెజారిటీ లభించినా, రాజ్యసభలో దానికి మెజారిటీలేదు. అంతకంటె ముఖ్యం పెక్కు రాష్ట్రాల అసెంబ్లీలలో కూడా జనతా పార్టీకి మెజారిటీలేదు. అందువల్ల ఆగస్టు 12 వ తేదీలోగా జరగవలసిన రాష్ట్రపతి ఎన్నికలో జనతా పార్టీ అభ్యర్థి గెలిచే అవకాశం ఏ మాత్రంలేదు.

ఇప్పుడు ఈ పరిస్థితి తొలగిపోయింది. ఇటీవల వివిధ రాష్ట్రాలలో అసెంబ్లీలకు జరిగిన ఎన్నికలలో— మూడింటిలోతప్ప— జనతా పార్టీ పునర్విజయం సాధించింది. జనతా పార్టీ పంజాబులో అకాలీదళ్‌తో ఎన్నికల పొత్తు పెట్టుకున్నది కనుక, అక్కడ దానికి అకాలీదళ్ సమర్థన పూర్తిగా వుంటుంది. వస్తే మన బెంగాల్, తమిళనాడులలో జనతా పార్టీ ఓడిపోయినప్పటికి, ఆ రాష్ట్రాలలో మెజారిటీలు పొందిన వామపక్షాల ఫ్రంట్, ఎ.డి.ఎం.కె. పార్టీలు జనతా పార్టీతో రాష్ట్రపతి ఎన్నికవంటి విషయాలలో సహకరించబోతున్నాయి.

అందువల్ల రాష్ట్రపతి పదవికి జరగనున్న ఎన్నికలో జనతా పార్టీ అభ్యర్థి గెలుపొందగల అవకాశం పూర్తిగా ఏర్పడింది. ఇందులో అనుమానించడానికి ఏ విధంగాను ఆస్కారంలేదు.

అయినప్పటికి, రాష్ట్రపతి పదవికి అభ్యర్థి నిర్ణయం విషయంలో తాము ప్రతిపక్షాలతో సంప్రతింపులు ప్రారంభించినట్లు ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ మొన్న వెల్లడించారు. కేంద్రంలోని జనతా ప్రభుత్వం ఇటీవల అనేక విషయాలలో అనేక సత్సంప్రదాయాలను నెలకొల్పుతున్నది. కనుక, తమ అభ్యర్థి సులభంగా గెలిచే అవకాశం వున్నప్పటికి ప్రతిపక్షాలను సంప్రతించడం జనతా ప్రభుత్వం నెలకొల్పుతున్న మరొక సత్సంప్రదాయంగానే పేర్కొనాలి.

రాష్ట్రపతి పదవి ముప్పాతిక మూడు పాళ్ళు లాంఛనప్రాయమైంది. అలంకార ప్రాయమైంది. కేంద్ర మంత్రిమండలికి రబ్బర్‌స్టాంప్ వంటిది. రాష్ట్రపతిగా ఏ పార్టీ అభ్యర్థి గెలిచినా, ఒకవేళ ప్రతిపక్షం అభ్యర్థి గెలిచినా, పరిస్థితిలో ఏ మాత్రం మార్పు వుండదు. ప్రభుత్వపు సలహా ప్రకారం నడుచుకోవలసిందే. గత సంవత్సరంలో రాజ్యాంగాన్ని సవరించినందువల్లనే కాక, అంతకుముందు, తొలినుంచి కూడా ఇదే పరిస్థితి.

రాష్ట్రపతి పదవి ఆదికార రహితమైనదని, అలంకార ప్రాయమని ఇటీవల మరొకసారి బాహాటంగా వెల్లడైంది. తొమ్మిది రాష్ట్రాల అసెంబ్లీలను రద్దుచేస్తున్న ఉత్తర్వులపై సంతకాలు పెట్టడానికి, తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ జట్టి కేవలం 24 గంటలు మాత్రమే ఆలస్యం చేశారు. ఈ మాత్రపు ఆలస్యానికే మొత్తం దేశం గగ్గోలుపడింది. దీన్ని బట్టి రాష్ట్రపతి పదవిలో కూర్చున్న వ్యక్తి మారుమాట్లాడకుండా ప్రభుత్వం సలహాను ఆమోదించి తీరవలసిందేనని, కొంతసేపు సావధానంగా ఆలోచించుకొనడానికి వ్యవధి కోరే హక్కు కూడా ఆయనకు లేదని మరొకసారి స్పష్టమైంది.

ఇంతగా నామమాత్రమైన పదవికి ఏ పార్టీ అభ్యర్థి ఎన్నికైనా ఒకటే అయినప్పటికి, ప్రభుత్వ వ్యవహారాలు సాఫీగా జరిగిపోవడానికి, ఎటువంటి తలనొప్పి కలగకుండా, చిక్కులు తలఎత్తకుండా చేయడానికి అధికార పక్షం అభ్యర్థి, లేదా అధికార పక్షంతో అన్నివిధాల సహకరించే అభ్యర్థి ఎన్నిక కావడమే మంచిది. అదే సమయంలో దేశానికి అధినేతగా, జాతి గౌరవానికి ప్రతీకగా భాసించే రాష్ట్రపతి పదవికి మొత్తం జాతి అంతటికి ఆమోదయోగ్యుడైన వ్యక్తి ఎన్నిక కావడం మరింతగా అభిలషణీయం. కనుకనే, అందరికి ఇష్టుడైన వ్యక్తిని ప్రతిపక్షాలతో కూడా సంప్రతించి నిర్ణయించాలని జనతా పార్టీ కోరడం ఎంతైనా సమర్థించదగిన విషయం.

అత్యధికమైన జొన్నపంటకు కొన్ని సూచనలు

జొన్న పంట విషయంలో సంకర జొన్న రకాల ప్రభావం జొన్న పంటపై అంతగా పడలేదనే విమర్శలో వాస్తవికత లేకపోలేదు. ఇంత వరకు కేవలం నూరు లక్షల హెక్టాదుల భూమిలో మాత్రమే సంకర జొన్న పంటను పండించడం జరుగుతున్నది. ఈ విస్తీర్ణాన్ని పెంచవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇంత స్వల్ప విస్తీర్ణంలో సంకర జొన్నను పండించుతూ వుండటం వల్లనే సంకర జొన్న రకాల ప్రభావం ఇంకా మన దేశంలో ఉత్పత్తి అయే జొన్న పంటపై పడలేదని చెప్పవలసి వుంటుంది.

ఇంత వరకు సంకర జొన్న రకాలను మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో ఖరీఫ్ పంటగా కొన్నివేలలోను, ఆంధ్రప్రదేశ్‌లో శీఘ్రంగా కోతకు వచ్చే రబీ (మాఘీ) పంటగాను మాత్రమే పండించడం జరుగుతున్నది. ఇతరరాష్ట్రాలలో సంకర జొన్న రకాలను పండించే కార్యక్రమం అతి స్వల్పమనే చెప్పాలి.

అఖిల భారత సమన్వయీకృత జొన్న అభివృద్ధి పథకం క్రింద జరిపిన పరిశోధనల ఫలితంగా జొన్నను పండించే ఆయా రాష్ట్రాల వ్యవసాయ, వాతావరణ పరిస్థితులకు అనువుగా మంచి పంటల నిచ్చే సంకర జొన్న రకాలను, ఎక్కువగా పంట నిచ్చే మైలైన జొన్న రకాలను రూపొందించడం జరిగింది. సమన్వయీకృత జొన్న అభివృద్ధి పథకాల ద్వారా ఇప్పుడు ఎక్కువ పంటలను పండించడానికి ఈ విధమైన ఎక్కువ పంటకు స్థిరతను చేకూర్చడానికి తగిన అవకాశాలు అందుబాటులోకి వచ్చాయి.

కొత్త పాత జొన్నరకాల తేడా

వర్షపాతం, తదితర పరిస్థితులు మామూలుగా వుండే సంవత్సరాలలోని తద్దినంగా వుండే సంవత్సరాలలోను పాత జొన్న రకాల పంటలో వివరీతమైన తేడాలు వుంటాయి. కాని కొత్తగా ప్రవేశ పెట్టబడిన సంకర జొన్న రకాలు. ఎక్కువ పంట నిచ్చే రకాలు ఈ విపరీత పరిస్థితులకు తట్టుకొని మంచి పంటల నిస్తాయి అనగా విపరీత వాతావరణ పరిస్థితులలో కూడా శీఘ్రముగా కోతకు వచ్చే సంకర జొన్న పంట విపరీతంగా దెబ్బతినదన్న మాట.

ఖరీఫ్ ఋతువులో వేయదగిన మేలు రకాలు

ఖరీఫ్ ఋతువులో వేయదగిన సంకర జొన్న రకాలలో సి. ఎస్. హెచ్—1. సి. ఎస్ హెచ్—5. సి. ఎస్. హెచ్. —6 రకాలు. మంచి పంట నిచ్చే ఇతర రకాలలో సి. ఎస్ వి. —3 (370) సి. ఎస్. వి. —4 (504) వంటి ప్రశస్తమైనవి, ఆయా ప్రత్యేక పరిస్థితు లనుసరించి సి. ఎస్. వి. —2 (808) (సి. ఎస్. వి. —5 (168) సి. ఎస్. వి. —6 (604) రకాలు కూడా తగిన పని నూచించడం జరిగింది. ఆయా రకాలు ఏ సమయములో తల్లి వలెనో, ఏ సమయములో ఎంత ఎరువు వేయవలెనో హెచ్చరికలు ఎన్ని మొక్కలు వుండి వలెనో ఆయా వివరములు వివులమైన పరిశీలనల ద్వారా నిర్ణయించడం జరిగింది.

విత్తనాలను చల్లే సమయం

ఖరీఫ్ పంటగా జొన్నను వేయునప్పుడు ఋతువున వర్షములు ప్రారంభింతగానే విత్తనములను చల్లుట మంచిది. దీని వలన జొన్న పంటకు మొవ్వు ఈగ దాడి భయం వుండిదు. మంచి పంట పండుతుంది. రైతులను అడనవు అడ్డు లేకుండా మంచి పంట పండించుటకు ఇది సరియైన పద్ధతి. అదనులో విత్తనములను నాటుట వలన కలిగే లాభములను గురించి రైతులకు విస్తరణ కార్యకర్తలు బాగా వివరించాలి.

ప్రతి హెక్టారుకు ఎన్ని మొక్కలు వుండాలి ?

మంచి పంట పండ వలెనంటే సంకర జొన్న మొక్కలు ప్రతి హెక్టారుకు 1.80,000 నుండి 2,00,000 వుండాలి. దేశీయ జొన్న రకాలు, సంకర జొన్న రకాలు, చల్లునపుడు రైతులు హెక్టారుకు 10 నుండి 12 కిలోగ్రాములు విత్తనమును ఉపయోగించాలి.

రసాయనిక ఎరువులు

ఎక్కువ పంటనిచ్చే జొన్న రకాలకు కంబోసుఎరువు, ఎకువుల పెంజకుతోడుగా హెక్టారుకు 30 నుండి 40 కిలోగ్రాముల నత్రజనిని ఉపయోగించాలి. దీనివలన దేశీయజొన్నరకములకంటె ఎక్కువపంట నిచ్చే జొన్నరకాలు ఉపయోగించిన ప్రతి కిలోగ్రాము నత్రజనికి మూడురెట్ల పంట నిస్తాయి.

పాడిపంటలు

వల్లి నేలలో మొత్తం నత్రజని ఎరువును, భాస్వరామును ఒకే, వర్యాయము నేలను విత్తనములను చల్లుటకు తయారు చేసే సమయములో వేయవచ్చును. కాని, తేలిక నేలలో నత్రజని ఎరువుల సగం ఎరువును నేలను తయారు చేయునప్పుడు, తక్కిన సగం ఎరువునూ విత్తనములను చల్లిన 30 నుండి 40రోజులలోను వేయాలి.

ఎరువులు తగినంతగా లభ్యమైనప్పుడు ప్రతి హెక్టారుకు 80 నుండి 100 కిలోగ్రాముల నత్రజని నిచ్చె ఎరువును వాడినప్పుడు అత్యధికమైన పంటనిచ్చినట్లు తేలింది.

చీడల బెడద

జొన్నపైదాడి చేసే చీడలలో చాలా వాటి బారికి గురికాకుండా జాగ్రత్త పడవచ్చును. ఇదివరలో చెప్పినట్లు ఋతు కలువు మొక్కలను అరికట్ట వచ్చును.

నవన వర్షములు ప్రారంభం కాగానే విత్తనములను చల్లుటవలన మొవ్వు ఈగ దాడికి పంట గురికాదు. ఒకే వర్యాయము కోతకు వచ్చే జొన్నరకాలను ఎన్ను కొని కొన్ని గ్రామములు ఒక బ్లాక్‌గా ఎన్నుకొని పంట పండించినట్లైతే, మిడ్ దాడికి పంట గురికాకుండా జాగ్రత్త పడవచ్చును. దీనికి రైతులకు అదనముగా ఏ ఖర్చు కాదు. కానీ వి స్తరణ కార్యకర్తలు రైతులకు ఈ విషయములో తగిన సమాచారమును అందజేసి, వారికి తగిన శిక్షణ నివ్వాలి. ఒకవేళ మొవ్వు ఈగ ముమ్మరంగా వుండే సమయములో విత్తనమువల్లవలసి వస్తే ప్రతి 100 భాగముల విత్తనములను 6 భాగముల (యాక్టివ్ ఇన్‌గ్రేడియంట్ వుండ) కార్బోఫ్యూరాన్‌తో శుద్ధిచేసి చల్లాలి.

కొండాన్ని తొలిచే పురుగు

4 శాతం ఎన్డోసల్ఫాన్ గుళికలు, 4 శాతం కార్బరిల్ లేక 2 శాతం లిన్డేను అకు మొదళ్ళలో ఒకటి రేక రెండు వర్యాయములు వేయుటవలన కాండమును దొలిచే పురుగును అరికట్టవచ్చును.

పూతపూయుటకు ముందు మొవ్వుమండి 50 శాతము మొగ్గలు బయటకు వచ్చే సమయంలో 500 నుండి 600 లీటర్ల నీటిలో లీటర్ ఎన్డోసల్ఫాన్ 35 శాతం ఇ.సి. లను కలిపి మొవ్వు పైభాగముపై పిచికారీచేయుట వలన మిడ్ ఈగను అరికట్టవచ్చును. ఈ విధంగా మొదటి వర్యాయపు పిచికారీ చేసిన 4 నుండి 8 రోజులలో రెండవ వర్యాయము కూడా పిచికారీ చేయుట మంచిది.

విత్తనములు మొలకెత్తుటకు ముందు హెక్టారుకు 7 కిలోగ్రాము యాక్టివ్ ఇన్గ్రేడియంట్ వంతున ఆట్రాజిన్‌ను ప్రయోగించి, మొక్కలు బాగా ఎదిగిన తదుపరి వున్న కలువు మొక్కలను తొలగించుట ద్వారా కలువు మొక్కలను అరికట్ట వచ్చును.

ఆధునిక సౌకర్యాలతో ఆడిటోరియమ్‌ల నిర్మాణం

—మంత్రి శ్రీ రంగారెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 20 — ముఖ్య పట్టణాలలో నిర్మించబడుతున్న ఆడిటోరియంలు ఆధునిక లైటింగు పరికరాలతోసహా అన్ని స్టేజీ సౌకర్యాలు కలిగివుంటాయని రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ పి. రంగారెడ్డి నేడు శాసనమండలిలో హామీ ఇచ్చారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ అడిగిన ప్రధాన ప్రశ్న నుంచి ఉత్పన్నమయిన అనుబంధ ప్రశ్నలకు సమాధానమిస్తూ, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పై విధంగా హామీ ఇచ్చారు. రాష్ట్ర పర్మ్ పరిశ్రమాభివృద్ధి సంస్థ పథకం కింద నిర్మించబడుతున్న ఆడిటోరియమ్‌లు నాణ్యతను సమర్థవంతంగా ప్రదర్శించడానికి వీలుగా అన్ని ఆధునిక పరికరాలను కలిగి వుంటాయని ఆయన హామీ ఇచ్చారు.

ప్రొద్దుటూరు, విశాఖపట్నం, చిత్తూరు, కడప హైదరాబాద్‌లలో ఆడిటోరియమ్‌లను నిర్మించాలన్న ప్రతిపాదనలు ప్రస్తుతం పరిశీలనలో వున్నాయని వెల్లడించారు. ఈ ఆడిటోరియంలకు 10 నుంచి 20 లక్షల రూపాయలదాకా ఖర్చవుతుంది.

శ్రీ ఎమ్. బాలకృష్ణమ్మ అడిగినప్రశ్నకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ పి. లక్ష్మణ్ దాస్ సమాధానమిస్తూ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖలో పని చేస్తున్న వర్క్‌చార్జ్‌డ్ సిబ్బందికి 1975 ఆగస్టు 21వ తేదీన వేతనాల స్కేళ్ళను సవరించడం జరిగిందని చెప్పారు. సంజాయిషీ చేసిన వేతనాలలో లోపాలు వున్నట్లైతే చెబుతూ, పాకిస్తాన్‌కు మన్నేమ్, అరబ్ ప్రపంచం మధ్య తు వుంటుందని షేక్ ఆహ్మద్ పునరుద్ఘాటించారు.

పాక్ ప్రధాని భుట్టో అబూధాబీ రాక

అబుదాబీ, జూన్ 20 — పశ్చిమఆసియా దేశాలలో పర్యటన సందర్భంగా పాకిస్తాన్ ప్రధాని జుల్. ఎ. భుట్టో గత రాత్రి యిక్కడకు వచ్చారు.

వెంటనే భుట్టో అబుదాబీ పరిపాలకుడు షేక్ జయేద్ బిన్ సుల్తాన్ అలీ నహయాన్‌తో ప్రయివేట్‌గా చర్చలు ప్రారంభించారు.

నియంతృత్వంలో భుట్టోకు స్వాగతం చెబుతూ, పాకిస్తాన్‌కు మన్నేమ్, అరబ్ ప్రపంచం మధ్య తు వుంటుందని షేక్ జయేద్ పునరుద్ఘాటించారు.

కర్నల్ మహ్మద్ గడ్డాఫీతో భుట్టో చర్చలు

ట్రిపోలి, జూన్ 20— పాకిస్తాన్ ప్రధాని జుల్. ఎ. భుట్టో నిన్న ఇక్కడ లిబియా నాయకుడు కర్నల్ మహ్మద్ గడ్డాఫీతో చర్చలు జరిపారు. పాకిస్తాన్, లిబియాల మధ్య సమ్మిళిత సంబంధాలు ఏర్పడగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఇంటర్ పరీక్షల ఫలితాలపై పరిశీలన: విద్యామంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 20 — ఇంటర్మీడియట్ పరీక్షలలో విద్యార్థులు అధిక శాతం ఇంగ్లీషులో ఎందుకు తప్పుతున్నారో పరిశీలించగలవని విద్యా శాఖ మంత్రి శ్రీమండలి వెంకట కృష్ణారావు నేడు శాసనసభకు హామీ ఇచ్చారు.

ప్రస్తుతం అదనంగా మార్కులు కలిపి విద్యార్థులను ఉత్తీర్ణులను చేసే అలోచన లేదని కూడా శ్రీకృష్ణారావు స్పష్టంచేశారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ వల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి 329 వ నిబంధన క్రింద, సభలో చేసిన ప్రస్తావనకు విద్యాశాఖ మంత్రి సమాధానం చెబుతూ ఈ సంవత్సరం ఇంటర్‌లో 31 శాతం మంది ఉత్తీర్ణులయ్యారని. అందువల్ల మార్కులు కలిపే ఆలోచన లేదన్నారు. గత సంవత్సరం అయితే మార్కులు కలపడంవల్ల 22 శాతం మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఇంగ్లీషులో ఈ సంవత్సరం 44 శాతం మంది. గత సంవత్సరం 36.5 శాతం ఉత్తీర్ణులయ్యారని మంత్రి వివరించారు.

శ్రీ శ్రీనివాసులురెడ్డి 329 వ నిబంధన క్రింద ఇంటర్మీడియట్ తరగతిలో పాఠాలు సక్రమంగా జరగలేదని, తెలివిగల విద్యార్థులు కూడా ఇంగ్లీషులో తప్పారని. అందువల్ల మోడరేషన్ మార్కులు కలపాలని ప్రభుత్వాన్ని కోరారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీయుతులు నాగిరెడ్డి, వంకా సత్యనారాయణ, రివట్టికవ్ సత్యరాలు శ్రీమతి జె. ఈశ్వరీబాయిలు శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రస్తావనను సమర్థించారు.

ఆయుర్వేద చికిత్సకు ప్రోత్సాహం: శ్రీ జగ్‌జీవన్‌రాం, చరణ్‌సింగ్‌లఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 20 — వైద్య చికిత్సలో పురాతనమైన ఆయుర్వేదానికి అన్ని విధాలా ప్రోత్సాహం ఇవ్వవలసిన అవశ్యకతను హోం మంత్రి శ్రీ చరణ్‌సింగ్, రక్షణ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం నిన్న వక్కాణించారు.

ఆయుర్వేదం ఒక్కటే సామాన్య మానవునికి అందుబాటులోవున్న వైద్యమని ఈ ఇద్దరు నాయకులు ఉద్ఘాటించారు.

ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు వైద్య రాజ్ పండిత్ జగదీశ్ ప్రసాద్ పన్నాన సభలో వారు ప్రసంగించారు. ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ రాజ్ నారాయణ్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ ప్రసాద్ అఖిలసందన గ్రంథాన్ని శ్రీ చరణ్‌సింగ్ విడుదల చేశారు.

ఆయుర్వేదాన్ని అభివృద్ధి పరచేందుకు పాశ్చాత్యైతంత మేంకు కృషిచేయాలనని శ్రీ రాజ్ నారాయణ్ హామీ ఇచ్చారు. స్వాతంత్ర్యానంతరం ఆయుర్వేద చికిత్సకు ప్రభుత్వ ప్రోత్సాహం లభించక పోవడం దురదృష్టకర మన్నారు.

అల్లోపతి చికిత్సకంటే ఆయుర్వేదం అధికం, అందుచేత అది సామాన్య మానవునికి అందుబాటులోనిది కాదని శ్రీ రాజ్ నారాయణ్ అన్నారు. ఆయుర్వేదం, యునాని, హోమియోపతి వంటి దేశీయ వైద్య పద్ధతులను ప్రోత్సాహించడమే ప్రభుత్వ విధానమన్నారు.

జన వాక్యం

పరీక్షలు ప్యాస్‌కావడానికి ప్యాస్‌పోర్టు

జూన్ నెల వచ్చిందంటే చాలు — ప్రతి డాక్టరు వద్దకు ఎందరో తమ పిల్లలకు మెడికల్ సర్టిఫికెట్లకోసం వస్తారు.

ప్రస్తుతం అమలులో ఉన్న యూత్ ప్రకారం పరీక్షలు (7 వ తరగతి, 10 వ తరగతి తన్న) ప్యాసు కావడానికి మార్కులు అక్కరలేదు. ఆపెండెన్సు ఉంటేచాలు. ఆపెండెన్సు లక్షణం పైకి డాక్టరు సర్టిఫికెట్ వుండాలి.

పెళ్ళికి తీసుకు వెళ్ళాము లేకపోతే తిరుపతికి తీసుకువెళ్ళాము లేదామా అమ్మాయి పెద్దమనిషి అయింది అందుచేత మూడు రోజుల సెలవు ఇప్పించాల్సింది — అని తండ్రి ఉత్తరం వ్రాస్తే అది పనికిరాదు. ఏ కారణంవల్ల అయినాసరే పిల్లగాని, పిల్లవాడుకాని స్కూలుకు వెళ్ళకపోతే, ఒక్క డాక్టరు సర్టిఫికెట్ మాత్రమే పనికి వస్తుంది. లేకపోతే మంచి మార్కులు వచ్చినా, ఆపెండెన్సు లేదని తప్పించేస్తారు. పిల్లవాడికి ఒక సంవత్సరం వృథా అవుతుంది.

ఒక నెల కాగానే, ఆ నెలలో పిల్లవాడు ఇన్ని రోజులు బడికిరాలేదు. కాబట్టి డాక్టర్ సర్టిఫికెట్ తీసుకురావాలని చెప్పరు. (ఒక్క క్రిస్టియన్ మిషనరీ స్కూళ్ళలో తన్ను). సంవత్సరం అయ్యాక, సెలవలు అయ్యాక, మళ్ళీ స్కూలు తెరిచేముందు నోటీసు పెడతారు.

అనేక కారణాలవల్ల పిల్లవాడి మానివేయడం వచ్చును. ఒక్కొక్కప్పుడు తల్లి తండ్రులకు తెలియకుండా కూడా మానివేసి ఉండవచ్చును. కడుపుకి బువ్వపడి కూడా స్కూలుకి వెళ్ళలేకపోవచ్చును. ఎవరో ఒక హోమియోపతి డాక్టరు వద్దనో ఆయుర్వేద వైద్యునివద్దనో ముందు తీసుకొని ఉండవచ్చును. మన పుస్తకాలు కాపాడడానికి వాడు మందులిచ్చే లైసెన్సు ఉంది. కాని, వాడు మందు ఇచ్చామని సర్టిఫికెట్ ఇస్తే స్కూలువాడు ఒప్పుకోడు.

అప్పుడు తల్లి తండ్రులు కళ్ళు తెరుస్తారు. ఇంగ్లీషు మందుల డాక్టరు దగ్గరకు వైద్యం చెప్పిన ఓషధి పట్టుకొని పరిగెడుతారు. డాక్టరు ఏంచెయ్యాలి? తను చెయ్యని వైద్యానికి చేసినవి సర్టిఫికెట్ ఇవ్వాలా? ఇవ్వకపోతే పిల్లవాని చదువులో వృథాగా ఒక సంవత్సరం పోతుంది. మానవతా దృష్టితో సర్టిఫికెట్ ఇస్తాడు. ఇచ్చినందుకు డబ్బుపుచ్చుకుంటాడు. అది వేరే విషయం. ఎమిటి రూల్సు? ఎవరూ ఎందుకు పట్టించుకోరు? అన్ని రాష్ట్రాలలో అన్ని దేశాలలో ఇలాగే జరుగుతుందా?

అనేక ప్రయివేటు స్కూళ్ళలో పరిస్థితి బాగానే ఉంది. ఉన్న దౌర్భాగ్యమంతా మునిసిపల్ స్కూళ్ళలో వుంది. పిల్లలు జీతాలు కట్టవక్కర్లేదు. పరిగ్గా చెప్పనివి టీచర్లను అడిగేవాడు లేడు. ఎక్కడలేని యూనియన్‌లు వాళ్ళలోనే వుంటాయి.

డబ్బున్నవాళ్ళ పిల్లలు. పెద్ద ఆఫీసర్ల పిల్లలు కాన్వెంట్లకి వెడతారు. లేకపోతే పబ్లిక్ స్కూళ్ళకి వెడతారు. ఎట్టాంటి, మధ్యతరగతివాళ్ళ పిల్లలు ఎక్కువగా మునిసిపల్ స్కూళ్ళకు వెడతారు. మునిసిపల్ స్కూళ్ళు ఎండకంత దౌర్భాగ్య స్థితిలో ఉండాలి? ప్రయివేటు స్కూళ్ళస్థాయికి చేర్చటానికి అధికారులు ఎందుకు ప్రయత్నం చేయరు? తల్లితండ్రులలో కూడిన సంఘాలు ఎందుకు ప్రోత్సహించరు. అధికార్ల నిర్లక్ష్యమే దీనికి కారణం. అంతకుమించి ఈ స్కూళ్ళలో చదువుతున్న పిల్లల తల్లితండ్రుల నిస్సహాయత కూడా కారణం.

—డాక్టర్ జంధ్యాల శంకర్

"శ్రీశ్రీ వ్యక్తి, కవి"

మీ పత్రికలో "శ్రీశ్రీ వ్యక్తి, కవి" అనే శీర్షికతో వెలువడిన లేఖ చదివినాను. అందులో ఖహీరంగ జీవితంలో ఘోరనేరం చేసిన శ్రీశ్రీకి నూత్నవద్ధతిలో మీదుఇస్తున్న సమర్థన కన్పిస్తూనే వుంది. వ్యక్తిగా చేసిన తప్పులను కవిగా చేసిన ఒప్పులతో మిళితం చేయవద్దని కవిగా ఆయన మహామహిమాన్వితుడని, కనక ఆయన బహిరంగ స్వరూపాన్ని కళంకితం కాకుండా రక్షించుకున్నట్లయితే విధిరహస్యం కవులకు శ్రీశ్రీవిధి క్రింద ఒక ఆశ్రయం దొరుకుతుందని మీరు వడుతున్న ఉబలాటం స్పష్టమవుతుంది. అసలు కవి కవిగా ఒక విధంగాను, వ్యక్తిగా మరొక విధంగాను వ్యవహరిస్తాడా? వ్యవహరించవచ్చా? అన్నదే తెలుగు దేశం ముందున్న ప్రధాన సమస్య. కవి కవిగా రూపొందడానికి కావలసిన ఒకటి రెండు అనివార్య గుణాల్లో త్రికరణశుద్ధి ఒకటి. అవశ్యవాది. మోసగాడు కవియై గొప్ప గొప్ప మాటలను, సిద్ధాంతాలను లోకానికి ప్రసారంచేసే హక్కు వుండివచ్చా? తెలుగు దేశపు సాహిత్య చరిత్రలో ఏదో ఒక నాడు ఈ కీలక ప్రశ్నకు సమాధానం నిర్ధారించే వరకు తెలుగు సాహిత్యానికి ఈ దుర్గతి తప్పదు.

పి. రంగయ్య, పట్టూరు, ప్రకాశం జిల్లా

1977 జూన్ 21 మంగళవారం	1977 జూన్ 22 బుధవారం
శ్రీ ఎంగళనామ సంవత్సర ఆదిక ఆషాఢ శు॥ పంచమి: తె॥ 3.24 ఆశ్రేష: మ॥ 3.08 వర్జ్యం: తె॥ 3.24 నుంచి 5.02 వరకు	శ్రీ ఎంగళనామ సంవత్సర ఆదిక ఆషాఢ శు॥ షష్ఠి: తె॥ 3.07 మాఘ మ॥ 3.42 వర్జ్యం: రా॥ 11.44 నుంచి 1.20 వరకు

చిత్రసీమ

లక్షరూపాయల సెట్‌లో "ఇంద్రధనుస్సు"

ఒక చిత్రాన్ని అందంగా, ఆకర్షణీయంగా రూపొందించాలంటే సమర్థవంతులైన సాంకేతిక నిపుణులతో పాటు, నిర్మాతకు కూడా చక్కని అభిరుచి వున్నపుడే అది సాధ్యపడుతుంది. ఇటీవల సత్యా స్టూడియోస్‌లో సుమారు లక్ష రూపాయల వ్యయంతో ఉదయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ వారు రూపొందించిన సెట్‌ను చూసి

"ఇంద్రధనుస్సు"లో కృష్ణ, శారద

వస్తుంటే పై మాటలు గుర్తొచ్చాయి. ప్రముఖ దర్శకుడు కె. బాపయ్య దర్శకత్వంలో ఉత్తమాభిరుచిగల యువ నిర్మాత నన్నపనేని మధాకర్ నిర్మిస్తున్న "ఇంద్రధనుస్సు" వర్ణ చిత్రానికి సంబంధించిన "సైటిల్ సాంగ్"ను ఆ సెట్‌లో చిత్రీకరించారు. కాంతనలోపాటు మరి అరుగురు (నృత్య) కారలు ఈ చిత్రీకరణలో పాల్గొన్నారు. అయిదు రోజులపాటు ఈ పాటను చిత్రీకరించడమే కాక, నాలుగు రకాల 'గెటప్స్'లో కాంతన అందాలను కెమెరామన్ భాస్కరరావు వేల్యాలాయిడ్‌పైకి మలచాడు. 'ఇంద్రధనుస్సు' చిత్రంలో ఈ పాట చిత్రీకరణ ప్రేక్షకులను ఊహాలోకాల్లోకి తీసుకెళ్ళగలదు: అద్భుతమైన ఈ సెట్‌ను కళాదర్శకుడు రామలింగేశ్వరరావు రూపొందించారు.

"ఈ పాట చిత్రీకరణలో—కొద్దిపాటి పేచీవర్కు తన్న చిత్ర నిర్మాణం పూర్తయినట్లే: రిహార్సింగ్, మిక్సింగ్ కార్యక్రమాలు ముగించుకుని ఆగస్టులో విడుదల చేద్దామనుకుంటున్నాం!" అన్నారు నిర్మాత నన్నపనేని మధాకర్ 'ఆంధ్రజ్యోతి'లో ముక్తుటిమూ: కృష్ణ, శారద నాయకా నాయికలుగా నటించిన ఈ చిత్రంలో శుమ్మడి, ప్రభాకరరెడ్డి, నాగేష్, త్రిలోక్, కరణ్‌బాబు, గిరిబాబు, ఎస్వీ నారాయణ, కాంతన, అయిమాలివి, గిరిజారాణి, పుష్పకుమారి, బేబి వరలక్ష్మి ఇతర ముఖ్య భూమికలను ధరించారు. లక్ష్మీపిక్చర్స్ విడుదల.

—మిక్కిలినేని జగదీష్‌బాబు

విజ్ఞాన విశేషాలు

వాసన అంటే ఏమిటి ?

వాసన అంటే ఏమిటి? 'నాసికా గ్రాహణశక్తి' అని ఇదివరకే చెబుకున్నది. ఈ నిర్వచనం దాదాపు సత్యంగానే వుంది. కాని అసలు నిజానికేమంటే ఈ 'గ్రాహణశక్తి'ని కలిపేటింది ఈమధ్యనే. అనక పరిశీలిస్తే శేలిందేమంటే ఇందులో కలిపెట్టడానికి ఏమీలేదని. ఎంచేత అంటే రెండువేల ఎళ్ళక్రితమే ప్రాచీన రోమ తత్వవేత్త, కవి అయిన టైటస్ లుక్రీషియస్ కారస ఈ గ్రాహణశక్తిని నిర్ణయించాడు. ముక్కులో వివిధ ఆకారాలలో అనేక సూక్ష్మరంధ్రాలు వుంటాయని, ఇవే వాసనని నిర్ణయిస్తాయని వీటిలో కొన్ని కొన్ని రంధ్రాలు కొన్ని ప్రత్యేక వాసనలను నిర్ణయిస్తాయని అయన అన్నారు.

ఈ తత్వవేత్త చెప్పింది నిజం అయిన సమకాలీనులు పట్టుకుని వచ్చారట. కాని ఇప్పుడు అయన చెప్పిన దంతా నిజమేఅని తేలింది. ప్రతివాసన వస్తువులోనిమూలకణాలకు ప్రత్యేక పరిమాణం (సైజు) వుంటుందని. మానవుని ముక్కులో దళసరికాల సైజులోవుండే రంధ్రాలలో ఇమిడే మాలిక్యూల్సు అక్కడికి వెళ్ళి చేరతాయని, అప్పుడు మనిషికి ఆ 'వాసన' వస్తువు వాసన

ఉపాధ్యాయేతర సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు

—రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19—రాష్ట్రప్రభుత్వంలో వున్న ఉద్యోగులకు 1975 జూలై నుంచి నవరింపజేస్తున్నవి వేతనాలను రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయేతర సిబ్బందికి కూడా 1977 ఏప్రిల్ 1 వ తేదీనుంచి చెల్లించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రభుత్వోద్యోగులకు చెల్లిస్తున్న వేతనాలను, ఎయిడెడ్ పాఠశాలలు, కళాశాలలలోని ఉపాధ్యాయేతర సిబ్బందికి చెల్లించే విషయమై ప్రభుత్వం గత డిసెంబర్‌లో ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ పి. జగన్మోహనరెడ్డితో ఏర్పాటు చేసిన కమిటీ నివేదికను పరిశీలించిన తరువాత ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్న ప్రకటన వెలువడింది.

ప్రభుత్వ సిబ్బందికి లభించే ఇంటి అద్దె అలవెన్స్, సిటీ కాంపెన్‌సేటరీ అలవెన్స్ కూడా నిబంధనల ప్రకారం వీరికి లభిస్తాయి.

ఇంటి అద్దె అలవెన్సులు లభించని సిబ్బందికి యిస్తున్నట్లుగా అలాంటివారికి కాంపెన్‌సేటరీ అలవెన్సుకూడా వర్తిస్తుంది. పైపిట్టలకు, స్టెనోగ్రాఫర్లకు చెల్లిస్తున్న ప్రత్యేక వేతనం ఎయిడెడ్ విద్యా సంస్థలలోని వారికి కూడా వర్తిస్తాయి.

రిటైర్‌మెంటు వయస్సు 55 ఏళ్ళుగా నిర్ణయం

ఉపాధ్యాయేతర సిబ్బందికి రిటైర్‌మెంట్ వయఃపరిమితి 55 సంవత్సరాలుగా నిర్ణయిస్తూ వారికి లివర్‌లైక్డ్ పెన్షన్ నిబంధనలు వర్తింపచేయడం జరుగుతుంది.

శ్రీ మొరార్జీతో చర్చలపట్ల కెనడా ప్రధాని సంతృప్తి

ఆటావా, జూన్ 19—అణు శక్తికి సంబంధించిన భద్రతలపై తమకు, ఇండియాకు మధ్య సామరస్యం సాధించడమే తన ఆశయాన్ని కెనడా ప్రధాని ట్రూడో వ్యక్తంచేశారు.

కామన్వెల్త్ ప్రధానుల పనికు హాజరై లండన్ నుంచి స్వదేశం తిరిగివస్తూ తనతోపాటు ప్రయాణం చేస్తున్న జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ, భారత ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌తో తాను జరిపిన చర్చలపట్ల తాను పూర్తిగా సంతృప్తి చెందానని ఆయన అన్నారు.

తాను రెండుసార్లు ద్వైపాక్షిక సమస్యల గురించి చర్చించినట్టు శ్రీ ట్రూడో పేర్కొన్నారు.

విదేశ పర్యటన ముగించుకొని ఈనెల 17 వ ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ ఢిల్లీకి తిరిగి వచ్చిన సందర్భంగా విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతున్న దృశ్యం

జనాభా పెరుగుదలనుసమర్థంగాఅదుపు చేయకపోతే ఇండియాకు పురోగతిలేదు

—శ్రీ మొరార్జి దేశాయ్ అభిభాషణ

పారిస్, జూన్ 20— జనవాల అదుపుకు సమర్థమైన విధానాన్ని అవలంబించకపోతే, ఇండియా ఎప్పటికీ పురోగతి సాధించలేదని ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ విస్పష్టంగా పేర్కొన్నారు.

ఎల్. ఎక్స్‌ప్రెస్ అనే వారపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ దేశాయ్ పై అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రీ దేశాయ్‌తో పత్రిక జరిపిన ఇంటర్వ్యూను నే డిక్కడ పత్రికతో ప్రచురించారు.

"ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మొత్తం జనాభాఅంతగాఇండియా జనాభాప్రతి పేంవత్సరం పెరుగుతున్నది. మేము జనవాల అదుపుకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తాం" అని శ్రీ మొరార్జీ అన్నారు.

అత్యగ్ర రాజ్యాలలో ఒకదానితో కలిసి వుండడం ఇండియాకు ఇష్టంలేదు అని ఆయనఅన్నారు.

"మాకు ప్రాదేశికపరమైన, తదితరమైన ఆకాంక్షలు లేవు"

"సాధ్యమైనంత వ్యయంసమృద్ధంగా. ఈ ప్రాంతంలో జరిగినంత రక్షణ బలాన్ని కలిగిఉండాలని మేము అభిలషిస్తున్నాము" అని శ్రీ మొరార్జీ పేర్కొన్నారు.

తన ప్రభుత్వం సాధించిన విజయాలను గురించి శ్రీ దేశాయ్ పేర్కొంటూ, "మేము కావించిన వాగ్దానాలను మేము నెరవేరుస్తున్నాము. పత్రికలను, న్యాయస్థానాలను మేము స్వేచ్ఛను కల్పించాము. వివిధ స్థాయిలలో అవినీతిని మేము నిర్మూలించాము, మేము ప్రజలలో తిరిగి విశ్వాసాన్ని నెలకొల్పుతున్నాము. ఇవి అత్యంత సులభంగా సాధించిన విజయాలు, మిగిలిన వాటిని గురించి యోచించాలి. ప్రణాళికలు తయారుచేసుకోవాలి, వాటిని అమలుజరపాలి. ఇందుకు వ్యవధి అవసరం" అన్నారు శ్రీ మొరార్జీ.

"ఉపాధికల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వితీరాలి. ఉపయోగకరమైన వస్తువులను అతిచౌకధరలకు ఉత్పత్తిచేయాలి. సామూహిక కృషిలో నాకు నమ్మకం లేదు. అయితే, సహకార సంస్థలలో నాకు నమ్మకం వుంది" అని శ్రీ దేశాయ్ అన్నారు.

ఉద్యోగాలు సమకూర్చడానికి గ్రామాలలో చిన్న పరిశ్రమల ఏర్పాటు అత్యంత సవ్యమైన మార్గమని శ్రీ మొరార్జీ అభిప్రాయపడ్డారు.

పేదల అవసరాలు తీర్చే జనతాదుకాణాలఏర్పాటు

—శ్రీ మోహన్ ధారియా ప్రకటన

పూనే, జూన్ 19—దేశంలో పేదలకు నిత్యావసర సరకులను సహేతుకమైన ధరలకు విక్రయించే జనతా దుకాణాలను ఏర్పాటు చేయబోతున్నట్టు కేంద్ర వాణిజ్య, సహకార శాఖల మంత్రి శ్రీ మోహన్ ధారియా నేడు ప్రకటించారు.

ఈ పథకం గురించి ఆయన వివరిస్తూ కేంద్ర బడ్జెటులో ప్రాథమికంగా యిటువంటి జనతా దుకాణాలను వెయ్యింటిని ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు.

పూనే విశ్వవిద్యాలయం ఆవరణలో వైకుంఠ మెహతా జాతీయ సహకార సంస్థల నిర్వహణ మండలి కొత్త భవనానికు శ్రీ ధారియా శంకుస్థాపనచేస్తూ జనతా దుకాణాల నిర్వహణకు యువకులైన నిరుద్యోగ విద్యావంతులకు పెట్టుబడిని సమకూర్చడంతోపాటు రెండువేల రూపాయల పన్నిడిని సమకూర్చడం జరుగుతుందని తెలియజేశారు.

పెట్రోలుధరలు తిరిగి అయిదుశాతం పెంపు

అహమదాబాద్, జూన్ 20—పెట్రోల్‌ధరలను అయిదు శాతం హెచ్చించడానికి కోర్టు అనుమతియా, ఆరల్ ఎమిరెట్స్‌మధ్య మాత్రప్రాయంగా అంగీకారం కుదిరింది.

అయితే "ఒపెక్" మండలిలోని ఇతర సభ్యదేశాలవారు జులైలో తిరిగి పెట్రోల్ ధరలు పెంచడానికి సంబంధించిన పథకాలను స్వస్తి చెబితేనే ఈ పెరుగుదల ఉంటుంది.

నేడే రాజస్థాన్ జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక

జైపూర్, జూన్ 20— రాజస్థాన్‌లో మొట్టమొదటి కాంగ్రెసేతర మంత్రివర్గం ఏర్పాటుకు తమ నాయకుని ఎన్నుకొనడానికి జనతా లెజిస్లేటర్ పార్టీ సమావేశం వచ్చే మంగళవారం ఇక్కడి జరుగుతుంది.

జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి జనతా పార్టీ సెట్ యూనిట్ అధ్యక్షుడు శ్రీ అభిజ్ఞాన్ రిద్దుఅయిన అసెంబ్లీలో పార్టీ నాయకుడు శ్రీ లక్ష్మణ్‌సింగ్ పార్లమెంటు సభ్యుడు శ్రీ భైరవ్‌సింగ్ షెకావత్‌లు పోటీచేయవచ్చునని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

నేడే బీహార్ జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నిక

పాట్నా, జూన్ 19— బీహార్ శాసన సభకు ఎన్నికైన జనతా పార్టీ అభ్యర్థులు ఈ నెల 21వ తేదీన ఇక్కడి సమావేశమై పార్టీ లెజిస్లేచర్ నాయకుని ఎన్నుకుంటారు.

పార్లమెంటు సభ్యుడు నానాజీదేశ్‌ముఖ్ పర్యవేక్షకుడుగా వ్యవహరిస్తారు.

శ్రీ అర్స్‌పై క్రమశిక్షణ చర్య గైకొనాలి: కాంగ్రెస్ అధిష్ఠానవర్గానికి మంత్రి శ్రీ పాటిల్ విజ్ఞప్తి

బెంగుళూరు, జూన్ 19 — కాంగ్రెస్ కేంద్ర నాయకులు విమర్శించినందుకు కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్‌పై క్రమశిక్షణచర్య తీసుకోవాలని కర్ణాటక అహార మంత్రి శ్రీ కె. హెచ్. పాటిల్ నేడు పార్టీ అధిష్ఠాన వర్గానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ పాటిల్ విలేకరులు సమావేశంలో ప్రసంగిస్తూ, లోక్‌సభ, శాసనసభల ఎన్నికలలో కాంగ్రెస్ ఘోర పరాజయం పొందటానికి కారణభూతులైన పార్టీ అగ్రనాయకులను కాంగ్రెస్ నాయకత్వం నుంచి తొలగించాలంటూ శ్రీ అర్స్ విలేకరుల సమావేశంలో ప్రకటించడం గురించి తీవ్రంగా విమర్శించారు. కర్ణాటక ముఖ్యమంత్రి ఇలా పార్టీ వ్యవహారాలను గురించి పత్రికలకు చెప్పడం పంతకాలు చేశాయి.

సాంస్కృతిక, పెట్రోల్, సాంకేతిక రంగాలలో విదేశీ సహకారం పెంపొందించడం ఈ చర్చలలో ముఖ్య విషయం.

జనతా లెజిస్లేచర్ పార్టీ నాయకుని ఎన్నికకై

పాట్నాలో తీవ్రతరమైన రాజకీయ సంరంభం

పాట్నా, జూన్ 19— జనతా పార్టీలోని వివిధ బాగస్వామ్య పక్షాలకు చెందిన నాయకులు ఢిల్లీనుంచి నేడిక్కడకు రావడంతో ఇక్కడ రాజకీయ సంరంభం తీవ్రతరమైంది.

వివిధ పక్షాల నాయకులు నేడు సమావేశం, సాయంత్రం బాగా పొద్దుపోయే వరకు కూడా తమ మద్దతుదారులతో జనతా పార్టీ శాసనసభ నాయకుని ఎన్నికకు సంబంధించిన అనుకూల, ప్రతికూల వైఖరులను గురించి రహస్య సమాలోచనలు జరిపారు. నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరిగడం వాంఛనీయమా లేక పోటీ ప్రాతిపదికపై జరగడం మంచిదా అనే అంశంపై కూడా వారు సమాలోచనలు సాగించారు.

నాయకుని ఎన్నికకు సంబంధించి ఈత్రింది పేర్లు వినిపిస్తున్నాయి: జనతాపార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ సత్యేంద్ర నారాయణ్ సింగ్, శ్రీ అంబికా శరణ్ సింగ్, శ్రీ కర్పూరీ ఠాకూర్, శ్రీ రామసుందరీ దాస్, శ్రీ కైలాసపతిమిశ్రా, శ్రీ పురాణ్ చంద్.

శ్రీ సత్యేంద్ర నారాయణ్ సింగ్ నేడు విమానంలో ఢిల్లీనుంచి ఇక్కడకు వచ్చి సమయానికు విమానాశ్రయంలో హృదయస్వాగతం లభించింది. దారిపొడవునా వందమంది లెజిస్లేటర్లు, వందల సంఖ్యలో పార్టీ కార్యకర్తలు ఆయనకు అభినందించి, పూలమాలలతో ముంచెత్తారు.

నేడు రోజంతా, కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులు (దాదాపు అన్ని వర్గాలకు, ప్రాంతాలకు చెందినవారు) ఆయనను సందర్శించి, ఆయనకు తమ మద్దతును వాగ్దానం చేశారు.

శ్రీ సింగ్ అందరికీ ఆమోదయోగ్యుడైన అభ్యర్థిగా వుండగలరని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

అయితే, నాయకుని ఎన్నికకు పోటీ తప్పనిసరి అయితే, శ్రీ సత్యేంద్ర నారాయణ్ సింగ్ మద్దతుదారులు తమ తరపున శ్రీ అంబికాశరణ్ సింగ్‌ను అభ్యర్థిగా ప్రతిపాదిస్తారు.

కాని, శ్రీ సత్యేంద్ర నారాయణ సింగ్ పోటీ రంగంనుంచి విరమించుకుంటేనే, తాను పోటీచేయగలనని శ్రీ అంబికా శరణ్ సింగ్ పత్రికా ప్రతినిధులకు చెప్పడించారు.

శాసనసభ్యుడు కాని వ్యక్తిని పార్టీ నాయకునిగా ఎన్నిక చేసే విషయంలో పార్టీ కార్యకర్తలలో అభిప్రాయభేదాలు పొడసూపుతున్నాయి. ఒక నిర్దిష్ట వ్యక్తికి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అనే విషయంలో కూడా వారిలో ఏకాభిప్రాయం కనిపించడంలేదు.

రేపు సాయంత్రానికి పరిస్థితి కొంత స్పష్టం కాగలదని భావిస్తున్నారు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ కర్పూరీ ఠాకూర్, మరి కొందరు ప్రముఖ నాయకులు రేపు ఉదయానికి ఢిల్లీనుంచి ఇక్కడకు రాగలరని అనుకుంటున్నారు.

శాసనసభ్యుడు కాని వ్యక్తిని నాయకునిగా ఎన్నుకోవాలని నిర్బంధించకూడదని తాను భావిస్తున్నట్టు శ్రీ శివానంద్ తివారీ పేర్కొన్నారు. జనతా పార్టీలో అగ్ర నాయకుడు పరిక సంఘం ప్రధాన కార్యదర్శి సలాలవారికే ఎక్కువ ప్రాతినిధ్యం వున్న శ్రీ సి. సుబ్రహ్మణ్యం హర్షం వెలిబుచ్చారు.

"భారీ పరిశ్రమలకు ముందుగా అనుబంధ పరిశ్రమలు స్థాపించాలి"

మంత్రి శ్రీ హనుమయ్య స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 19— అనుబంధ పరిశ్రమలు స్థాపించకుండా పెద్దపరిశ్రమలు నెలకొల్పడం తప్పనిసరి రవాణా శాఖ మంత్రి శ్రీ చేబ్రోలు హనుమయ్య స్పష్టం చేశారు. రోడ్డు రవాణాసంస్థ నిమిత్తం అనుబంధ పరిశ్రమలను నెలకొల్పుతున్న 20 మందికి మూడుమాసాల శిక్షణనిస్తున్న కార్యక్రమానికి ఆయన నిన్న ప్రారంభించారు.

మనకు తెలియని హర్యానా, పంజాబ్ ప్రాంతాలమంది పరికరాలు కొంటే అవి సరిగా పనిచేయక బాధపడవలసి వస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లో తయారయ్యే పరికరాలను నూటికిమూడువాళ్ళు కొనే అవకాశం వుందని శ్రీ హనుమయ్య చెప్పారు. 200 కొట్లతో నాగార్జున ప్రాజెక్టు నిర్మిస్తూ కూడా 40 లక్షల ఎకరాల సాగుకు అవసరమైన కాల్వలు 80కోట్లఖర్చుతో ముందుగా త్రవ్వకపోవడం ఎంత నష్టపరిచిన అయన చెబుతూ, పారిశ్రామికంగా ఇది చాలా తప్పనిసరిగు అని అన్నారు.

సమాచారాలకి స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ శంకర గుడుప్పాయి అధ్యక్షత వహించారు. తమ కార్పొరేషన్ ఇచ్చే ఋణాలలో 97 శాతం వెనుకబడిన ప్రాంతాలలో ఇస్తున్నట్టు, బ్యాంకి గ్యారంటీవుంటే సెక్యూరిటీ లేకుండానే ఋణాలు ఇస్తున్నట్టు ఆయన వెల్లడించారు.

అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించడానికి తమ సంస్థ అన్నివిధాల తోడ్పడుతుందని ఆయన చెప్పారు.

రోడ్డురవాణా సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఎం. ఆర్. దాజీ తొలుత స్వాగతం పలికారు. పరిశ్రమశాఖ డైరెక్టర్ శ్రీ కె. జయభారతరెడ్డి మాట్లాడారు.

చిన్నపరిశ్రమలశిక్షణాసంస్థ ప్రిన్సిపాల్ శ్రీ ఎస్.వి.ఎస్. శర్మ ధన్యవాదాలు చెబుతూ పరిశ్రమలు స్థాపించడంలో ఎదురవుతున్న సాధక బాధకాలను గురించి వాస్తవాలు లేకుండా చూడాలన్నారు.

నాగార్జున యూనివర్శిటి

నాగార్జునసనగర్—522510

నోటిఫికేషన్

నాగార్జున యూనివర్శిటీలో అస్సు, సైన్సు మరియు కామర్సులలో దిగువ తెలియపరచబడిన పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశము కొరకు నిర్ణీత ఫారములో దరఖాస్తులు ప్రిన్సిపాల్, నాగార్జున యూనివర్శిటి, నాగార్జునసనగర్—522510 వారికి 12-7-1977 లోపు మంగళవారం నాటికి లేదా అలాగునే ప్రిన్సిపాల్ కార్యాలయములకు చేరునట్లు కోరబడుచున్నవి. ప్రతి కోర్సునకు విడివిడిగా దరఖాస్తు ఫారము దాఖలు చేయాలి.

కోర్సులు :

1. యం. యస్. సి. లెక్కలు, ఫిజిక్స్, కెమిస్ట్రి, బాటనీ మరియు జూయాలజీ
2. ఎం. ఎ. ఇంగ్లీషు లాంగ్వేజ్ & లిటరేచర్, తెలుగు లాంగ్వేజ్ & లిటరేచర్, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్సు మరియు అర్కియాలజీ.
3. ఎం. కాం.
4. ఇంజనీరింగ్ డిప్లొమా (ఒక సంవత్సరపు పార్టుటైమ్ ఈవెనింగ్ కోర్సు)

దరఖాస్తు ఫారములు రు 1/- కు నాగార్జున యూనివర్శిటి జనరల్ కౌంటర్ నం 1 వారి దగ్గర నాగార్జున నగర్ కాంపస్‌లో చెల్లింపబడునట్లు క్రాసుపోస్టల్ ఆర్డరుగాని లేదా బ్యాంకి అకౌంటు ఇండియాలోని నాగార్జున యూనివర్శిటి జనరల్ కౌంటర్ నం 1 కు చెల్లింపబడునట్లు రు 1/- కు డ్రాఫ్టు చలాను దాఖలు చేసి ప్రిన్సిపాల్ కార్యాలయము మండి లేదా పోస్టు ద్వారా పొందవచ్చును. పోస్టుద్వారా అభ్యర్థనలు స్వంత చిరునామాగల కవరుపై (సైజు 13 సెం.మీ. x 10 సెం.మీ. 0-40 పైసల స్టాంపులు అంటించి) పంపాలి.

అర్హత సర్టిఫికేట్లు :

పై పేర్కొన్నట్లు ఎం. విల్, మరియు ఎం. ఫిల్ డిగ్రీలు పొందిన అభ్యర్థులు కూడా ఇవ్వవలసి కోర్సులకు ప్రవేశానికు అర్హులు. 1.1. 1977 నాటికు అంగీకరించబడును. ఈ సర్టిఫికేట్లు ఇంగ్లీషు లేదా తెలుగులో ఉండాలి. వీటిని స్వంత చిరునామాతో పాటుగా పంపినట్లయితే ఆన్ అభ్యర్థి పై ప్రిన్సిపాల్ కార్యాలయమును, డి పోలుగారు.

స్థలం: నాగార్జున యూనివర్శిటి గుంటూరు జిల్లా మరియు మంగళగిరి మండలం, గుంటూరు మరియు విజయవాడ మండలాలు మరియు రైలు సదుపాయములు కలవు

ప్రిన్సిపాల్,

యూనివర్శిటి కాలేజి నాగార్జున యూనివర్శిటి,

నాగార్జునసనగర్—522510

శాసనసభ ఎన్నికలు

ఉత్తరప్రదేశ్‌లో 37 జిల్లాలలో కాంగ్రెస్‌కు ఒక స్థానం కూడా లేనిస్థితి

లక్నో, జూన్ 19— ఉత్తరప్రదేశ్ శాసనసభకు జరిగిన ఎన్నికలలో రాష్ట్రంలోని 57 జిల్లాలలో 37 జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ ఒక్కస్థానాన్నికూడా సంపాదించుకోలేకపోయింది.

రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి మోహసీనాకిద్వాయ్, వెనుకటి కాంగ్రెస్ మంత్రి వర్గంలోని 15 మంది మంత్రులు ఈ ఎన్నికలలో ఓడిపోయారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.డి. తివారీ పటుకు కాశీపూర్‌నుంచి ఎన్నికయారు.

425 మంది సభ్యులుండబోయే శాసనసభలో జనతా పార్టీకి 351 మంది సభ్యులు బలంవుంది. 1952 లో అప్పటి కాంగ్రెసు పార్టీకి 390 మంది బలం వుండేది.

ఆ తరువాత ఇంతవరకు శాసనసభలో ఇప్పటి జనతా పార్టీకి వుండబోయేంత సంఖ్యాబలం ఏ పార్టీ కలిగివుండలేదు.

ఉయ్యూరు సంఘటనపై మేజిస్ట్రేట్ దర్యాప్తుకు కలెక్టర్ ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జూన్ 19— ఉయ్యూరు పోలీసులు కొట్టడంవలననే శ్రీలక్ష్మి రాఘవయ్య మరణించాడన్న ఫిర్యాదుపై మేజిస్ట్రేట్ దర్యాప్తుకు జిల్లా కలెక్టర్ శ్రీ ఏ. ఎస్. రావు ఉత్తర్వు చేశారు.

నూజివీడు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ శ్రీ ఏ. రామారావు ఈ సంఘటన గురించి దర్యాప్తు చేస్తారు. దర్యాప్తు రేపు మధ్యాహ్నం మూడు గంటలకు ఉయ్యూరు ఇన్‌స్పెక్షన్ బంగాళాలో జరుగుతుందని శ్రీ రామారావు నేడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

ఈ సంఘటనపట్ల ఆసక్తి కలవారు, ప్రత్యక్షంగా చూసినవారు వెళ్ళి సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ ఎదుట సాక్ష్యం ఇవ్వవచ్చునని ఆ ప్రకటనలో సూచించారు.

ఇలా వుండగా మరణించిన శ్రీలక్ష్మి రాఘవయ్య మృతదేహాన్ని రాత్రి ఇక్కడి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. డాక్టర్ జి. సత్యనారాయణ శవపరీక్ష జరిపి నివేదికను మేజిస్ట్రేట్‌కు వంపినట్టు తెలిసింది.

శ్రీ రాఘవయ్య కుటుంబానికి కాస్త్రీక సహాయంగా జిల్లా కలెక్టర్ 500రూపాయలను మంజూరు చేశారు. ఏలూరు రేంజ్ డి.ఐ.జి. శ్రీ పి. మహేంద్రరెడ్డి నేటి ఉదయం ఉయ్యూరువెళ్ళి స్వయంగా పరిస్థితిని పరిశీలించి వచ్చారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. వీరవారాయణరెడ్డి ఉయ్యూరులోనే మకాంచేసి వున్నట్టు తెలిసింది.

ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, జూన్ 20— ఇజ్రాయెల్‌తో దౌత్య సంబంధాలు పునరుద్ధరించే ప్రతిపాదన ప్రభుత్వం పునరాలోచిస్తున్నట్టు కార్తమ ప్రభుత్వం తిరస్కరించింది.

విదేశాంగ మంత్రి శ్రీ ఎ. బి. వాజ్‌పాయి మొన్న లోక్‌సభలో మహ్మద్ అలీ ఖాన్, తదితరుల ప్రశ్నకు సమాధానమిస్తూ ఈ విషయం తెలియజేశారు.

17 మంది పోటీచేయగా 16 గురికి డిపాజిట్ దల్లంతు

ఏలిగురి, జూన్ 19—పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికలలో గోఘాట్‌పూర్ నియోజకవర్గం ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నది. ఈ నియోజక వర్గంలో మొత్తం 17 మంది అభ్యర్థులు పోటీచేశారు. ఇంత ఎక్కువమంది రాష్ట్రంలో మరెక్కడా పోటీ చేయలేదు.

ఇక్కడ ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ రంజన్ అలీ గెలువగా కాంగ్రెస్, జనతా, ఫార్వర్డ్‌బ్లాక్ (మావుకత్ వ్రంట్)తోసహా మిగిలిన 16 మంది అభ్యర్థులు డిపాజిట్లు పోగొట్టుకున్నారు.

1976లో సి.బి.ఐ. సాధించిన ఘనత

న్యూఢిల్లీ, జూన్ 19—1976లో కేంద్ర నేర పరిశోధక సంస్థ (సి.బి.ఐ) ఒక ముఖ్యమంత్రి, ఒక ప్రధాన న్యాయమూర్తి, ఒక పైలట్ మేజర్ జనరల్‌తో సహా అనేకమంది ఉన్నతాధికారులపై అభియోగాలను గురించి దర్యాప్తు జరిపింది.

ఒక ముఖ్యమంత్రిపైన, పశ్చిమ బెంగాల్‌కు చెందిన చీఫ్ ఇంజనీరు ఒక పోలీసు డి. ఐ. జి. మొదలైన అధికారులపై సి. బి. ఐ. కేసులు పెట్టింది.

మంత్రులు: లలితకళలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19—లలిత కళలపట్ల మంత్రుల జ్ఞానం అంతంత మాత్రమే. కళలకు సంబంధించిన పథకాలు మంత్రులు ఎందుకు వదులుతారో నాకేం బోధపడ్డంలేదని చేవేళ్ళకు మంత్రి శ్రీ కె.వి. కేశవులు అన్నారు.

గతరాత్రి ఇక్కడి ఆంధ్ర సారస్వత పరిషత్తుహాలులో కళావాహిని ఏర్పాటుచేసిన సుప్రసిద్ధ సినీనటుడు శ్రీ కైకాల సత్యనారాయణ సన్మాన సభలో ప్రసంగిస్తూఆయన పై విధంగా అన్నారు.

ఒక చక్కని కళాకారుని గురించి మాట్లాడాలన్నా, కళల గురించి వివరించాలన్నా, కళలపట్ల అవగాహన గల ఉత్తమ కళాకారుణ్ణి పిలుచుకు రావాలిగాని నాలాంటి సంత్రిని పిలిస్తే ఏం లాభం అంటూ కళల గురించి వారం మాట్లాడేశారు అని ఆయన అన్నారు. నాలాంటి కాదని పిలిస్తే ఎన్నికల ప్రచారసభలో మాట్లాడుతాడు. అంతే కాని, కళాసమాలను కూలంకషంగా వివరించగలనా అని అన్నారు.

అక్టోబర్‌లో పాకిస్తాన్‌లో తిరిగి సాధారణ ఎన్నికలు

లాహోర్, జూన్ 19— వచ్చే అక్టోబర్ మొదటి వారంలో పాకిస్తాన్‌లో తిరిగి సాధారణ ఎన్నికలు జరుగుతాయని పాకిస్తాన్ ఆర్థిక శాఖ మంత్రి అబ్దుల్ హఫీజ్ పీర్జాదా ఇక్కడ తెలియజేశారు.

గతరాత్రి సెంట్రల్ పంజాబ్‌లో జరిగిన అధికార పార్టీ మద్దతుదారుల సదస్సులో ప్రసంగిస్తూ ఆయన ఈ విషయం చెప్పారు.

గత మార్చిలో జరిగిన సాధారణ ఎన్నికలలో ప్రధాన్యం అక్రమాలు జరిగినందని ఆరోపిస్తూ పాకిస్తాన్ జాతీయ పక్షం తొమ్మిది పార్టీలు దేశవ్యాప్తంగా తిరిగి ఎన్నికలు జరపాలని ఉద్యమాన్ని ప్రారంభించింది.

ఈ ఉద్యమంలో దాదాపు 350 మంది మరణించగా దేశంలోని అస్థిరతకు ఎంతో నష్టం వాటిల్లింది.

పుదుచ్చేరిలో ప్రభుత్వానికి 'నిర్మాణాత్మక సహకారం'

శ్రీ పి. రామచంద్రన్ వెల్లడి

మద్రాసు, జూన్ 19—పుదుచ్చేరిలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వానికి జనతా పార్టీ "నిర్మాణాత్మక సహకారం" అందజేయగలదని తమిళనాడులో పార్టీ అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రన్ నేడు పత్రికావిలేకరులకు తెలియచేశారు.

పుదుచ్చేరిలో జనతా పార్టీ శాసనసభ కార్యవర్గం ఎన్నికలు ఈనెల 21 వ తేదీన జరుగుతాయని ఆయన అన్నారు.

అలీరియా-రష్యా సాంస్కృతిక ఒడంబడిక

అల్జీర్స్, జూన్ 19— అల్జీరియా, సోవియట్ యూనియన్‌ల మధ్య సహకారంపై 1977-78వ సంవత్సరపు ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం మరి ఇతరదేశాలు అన్ని వర్గాలవారికి పూర్తిగా తెలిసివుండడం వల్ల, మన రాష్ట్రంలో పి.సి.సి. పునర్వ్యవస్థీకరణ అంత సులభం కాకపోవచ్చు.

పి.సి.సి.ని ఏ విధంగా పునర్వ్యవస్థీకరించినప్పటికి, దేశంలోని ప్రముఖ రాజకీయ పరిస్థితి దృష్ట్యా రాష్ట్ర శాసనసభ, పి.సి.సి. సహకార ధోరణిలో వ్యవహరించక తప్పదని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు. ఈ రెండింటి మధ్య సంఘర్షణకు దారితీసే ఏ విధమైన చర్యకు తీసుకోకూడదని, అలా కావినాడు పార్టీ భవిష్యత్తే అంధకారమయం కాగలదనికూడా రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానంద రెడ్డికి తాము ఎలాంటి అరమరికలు లేకుండా సహకారాన్ని అందించగలనని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు హామీ ఇచ్చిన దృష్ట్యా రాష్ట్ర పి.సి.సి. పునర్వ్యవస్థీకరణ సరళంగానే సాగవచ్చు. అయితే దీనిని సాధించాలంటే పి.సి.సి.లోని అన్ని వర్గాలవారు ఇచ్చిపుచ్చుకునే ధోరణిని అవలంబించి, కొన్ని త్యాగాలకు సిద్ధంకాక తప్పదు.

ఒమాన్‌లో తుపాను: 50 మంది మృతి

మస్కాట్, జూన్ 19— ఒమాన్ కు చెందిన మూసిరా దీవిలో తుపానువల్ల 50 మంది మరణించినట్టు అధికార ప్రకటన పేర్కొంటున్నది.

గాయపడ్డవారు, కూడ తెలియని వారి సంఖ్య తెలియడం లేదు.

త్వరలో రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పునర్వ్యవస్థీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 19 — ఆంధ్రప్రదేశ్‌తో సహా అన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలను పునర్వ్యవస్థీకరించాలని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు ఢిల్లీలో చేసిన జరిపిన సమావేశంలో నిర్ణయం గైకొన్నట్టు తెలస్తున్నది.

కాంగ్రెస్ కార్యవర్గం త్వరలో సమావేశం జరిపి ఈ పునర్వ్యవస్థీకరణ వ్యూహానికి తుదిరూపం ఇస్తుంది. ఆ పిమ్మట కాంగ్రెస్ అధిష్ఠానవర్గం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీల పునర్వ్యవస్థీకరణకు చర్యలు ప్రారంభిస్తుంది.

రాజధానినుంచి అందుతున్న వార్తలను బట్టి రాష్ట్ర పి.సి.సి.ని పునర్వ్యవస్థీకరించడం జరుగుతుందని చెప్పవచ్చు.

రాష్ట్ర అసెంబ్లీకి, పంచాయితీ సంస్థలకు ఎన్నికలు నిర్వహించినట్టు పి.సి.సి.లోని అన్ని వర్గాలవారికి పూర్తిగా తెలిసివుండడం వల్ల, మన రాష్ట్రంల

సుంకంవిధింపులో మార్పు చలనచిత్రపరిశ్రమకు దెబ్బ

—దక్షిణ భారత మండలి అధ్యక్షుని ప్రకటన

మద్రాసు, జూన్ 20— చలన చిత్రాలపై ఎక్సైజు సుంకం విధింపు ప్రాతిపదిక పరిచివుకల్లు. ఉత్పత్తి ఇర్పుపై 10 శాతం లెవీరేటు విర్ధయిందనంవల్ల చలన చిత్ర పరిశ్రమకు తీవ్రమైన దెబ్బ అని దక్షిణభారత చలన చిత్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు అన్నారు.

శ్రీ కె రాజగోపాల్ చెట్టి మొన్న ఒక పత్రికా ప్రకటనలో ఆ విషయం తెలియజేశారు.

పరిందిన లెవీవల్ల ప్రాంతీయ చలన చిత్ర పరిశ్రమ పూర్తిగా స్తంభించిపోతుందని పరిందిన రేట్ల క్రింద ఒక్క చలన చిత్రం కూడా విడుదల కాదని అయన అన్నారు. మామూలుగా అయిదు లక్షల రూపాయలు వ్యయం అయ్యే మళయాళం చిత్రంగాని, కన్నడ చిత్రంగాని, 15 కాపీలు తీయవలసివుంటుంది. మొదటి పన్నెండు కాపీలకు సుంకం సుంచి మినహాయించితే, మిగిరిన వాటికి వారు 1400 రూపాయలు ఎక్సైజు సుంకం చెల్లిస్తున్నారు. ఇప్పుడు పరిందిన ప్రాతిపదికపై 50 వేల రూపాయలు ఎక్సైజు సుంకం క్రింద చెల్లించవలసివుంటుంది. అదే విధంగా తమిళంలోగాని, తెలుగులో గాని తీసే చిత్రాలకు 10 లక్షల రూపాయల వ్యయం అవుతుంది. 30 కాపీలు విడుదల చేస్తే 20 వేల రూపాయలు ఎక్సైజుసుంకం చెల్లిస్తున్నారు. కాని, కొత్త పద్ధతి క్రింద లక్ష రూపాయలు చెల్లించవలసివుంటుంది అని అయన అన్నారు.

పారిస్‌లో భారతీయుల సమావేశంలో ప్రసంగిస్తున్న ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్

శ్రీ జయప్రకాశ్ 'జైలు డైరీ' గ్రంథం ఆవిష్కరణ

న్యూఢిల్లీ, జూన్ 20 — నిన్న సాయంత్రం యిక్కడ జరిగిన ఒక ఉత్సవ సభలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ "జైలు డైరీ" హిందీ అనువాద గ్రంథాన్ని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి శ్రీ ఎల్. కె. అద్వాని ఆవిష్కరించారు.

ఆ గ్రంథాన్ని డాక్టర్ లక్ష్మీనారాయణ్ లాల్ సంకలనం చేసి, అర్థమా చేశారు. 1975 జులై 21వ తేదీ నుంచి 1976 నవంబరు అయిదవ తేదీ వరకు చండీఘర్‌లో శ్రీ జయప్రకాశ్ నిర్బంధానికి సంబంధించిన సమాచారం ఆ గ్రంథంలో వుంది.

లఘుపరిశ్రమలకు బడ్జెట్‌లో ప్రోత్సాహం పట్ల హర్షం

న్యూఢిల్లీ, జూన్ 20— లఘుపరిశ్రమలకు బడ్జెట్‌లో ప్రకటించిన మినహాయింపు వల్ల 30 లక్షల లోపు పాలుపరి వ్యాపారం కల చిన్న తరహా పారిశ్రామిక సంస్థలకు ప్రయోజనం కలుగుతుంది.

లఘుపరిశ్రమల రంగంలో స్వయం ఉపాధి పౌకర్యాలను వినియోగించుకోగలిగేందుకై అవసరమైన ప్రారంభ మూలధనాన్ని విద్యావంతులైన నిరుద్యోగ యువకులకు లభింపజేయడానికి 30 సంవత్సరాలలో తొలిసారిగా ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించడం జరిగిందని లఘు పరిశ్రమల సంఘాల సమాఖ్య ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. అగర్వాల్, కార్యదర్శి శ్రీ నీలేంద్ర కౌలాంత్రి మొన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనివల్ల నిరుద్యోగులైన యువకుల మనసులలో మహత్తర ఆశావాదం అంకురించిందని వారు అన్నారు.

కరాచీలో ప్రత్యర్థి వర్గాల ఘర్షణ

పోలీసులచే బాష్పవాయువు ప్రయోగం

ఇస్లామాబాద్, జూన్ 20— కరాచీలో నిన్న జైలు నుంచి విడుదల అయిన తమ స్థానిక నాయకులకి స్వాగతం చెప్పడానికి వచ్చిన ప్రతిపక్షం మద్దతుదార్లు అధికార పాకిస్తాని పీపుల్స్ పార్టీ మద్దతుదార్లు ఘర్షణపడినప్పుడు. వారిని చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ఉపయోగించారు. లాఠీచార్జి చేశారు.

లాఠీచార్జీవల నలుగురు పౌరులు గాయపడినట్లు పోలీసు వర్గాలు తెలియజేశాయి.

ప్రతిపక్షంలో చేసుకొన్న ఒప్పందంలో భాగంగా ప్రతిపక్షం మద్దతుదారిని, అధికారులను వెంటనే విడుదల చేయాలని ప్రధాని జుల్ఫీ. ఎ. భుటో గత శుక్రవారం నాడు ఉత్తర్వు యిచ్చారు.

ఆరబ్ శిఖరాగ్ర సభ ఏర్పాటు ప్రతిపాదన ఈజిప్టు తిరస్కృతి

కయిరో, జూన్ 20— ఆరబ్ శిఖరాగ్ర సమావేశం జరపాలని లిబియన్ జమహిరియా (పూర్వపు లిబియా) ఉత్తర ఎమెన్‌లు చేసిన ప్రతిపాదనను ఈజిప్టు నిన్న తిరస్కరించింది.

అటువంటి సమావేశంలో జరపవలసిన కొత్త పరిస్థితిగాని, అవసరంగాని లేదని ఈజిప్టు విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు.

అసెంబ్లీలో ఛలోక్తులు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 20— శ్రీ వంకా సత్యనారాయణ : శ్రీశైలం ప్రాజెక్టు ప్రాంతంలో మొత్తం 110 దేవుళ్లు వున్నారు. అందరిని ఒకే చోట పెడితే వచ్చి చూసే వారు సరకావికో, వ్యర్థావికో పోతారు కదా.

శ్రీమతి ఈశ్వరీబాయి: వీరు వచ్చిన తరువాత కట్టరధికారా?

శ్రీ అయ్యంపు రెడ్డి సరవన్నగారు వెనుక బడిన బెంచీలపై ఎందుకు కూర్చున్నారు. ట్రెజరీ బెంచీలపై కూర్చోరాదా?

ఇద్దరు స్వతంత్ర సభ్యులపై అన్నా డి. ఎం. కె, జనతాల మధ్య వివాదం

పుదుచ్చేరి, జూన్ 20— మాహే ప్రాంతంనుంచి పుదుచ్చేరి అసెంబ్లీకి ఎన్నికైన ఇద్దరు ఇండిపెండెంట్లు తమవారేనని ఇటు జనతా పార్టీ, అటు అన్నాడిమ్కా అన్నా డి. ఎం. కె. వాదిస్తున్నాయి.

అన్నా డి. ఎం. కె. కన్వీనర్ శ్రీ డి. రామచంద్రన్ మాహే నియోజకవర్గం నుంచి ఎన్నికైన శ్రీ కె. వి. రాఘవన్ తమ పార్టీవే బలపరుస్తారని చెప్పారు.

ఆయన మద్దతుతో మొత్తం 30 మంది సభ్యుడుగల అసెంబ్లీలో తమ పార్టీకి పూర్తి మెజారిటీ లభించిందని ఆయన అన్నారు.

కాగా, జనతా రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ ఎ. కె. దురైస్వామి అన్నా డి. ఎం. కె. వాదాన్ని ఖండించారు. మాహే ప్రాంతం నుంచి ఎన్నికైన ఇద్దరు ఇండిపెండెంట్లు శ్రీ కె. వి. రాఘవన్ శ్రీ టి. కె చంద్రశేఖరన్‌లను ఎన్నికలలో తాముబలపరిచామని, అందుచేత వారు తమకు చెందిన వారేనని ఆయన అన్నారు.

ఏదు స్థానాలు గెలుచుకున్న జనతాపార్టీ మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే అవకాశాలు కలవా అని ప్రశ్నించగా "వేచిచూడండి" అని ఆయన జవాబిచ్చారు.

ప్రొఫెసర్ కె టి. రామకృష్ణ

హైదరాబాద్, జూన్ 20— కాకతీయ విశ్వవిద్యాలయం సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ కె. టి. రామకృష్ణను యూనివర్సిటీ సిండికేట్ సభ్యుడిగా ఛాన్సలర్ నామినేట్ చేశారు.

ఇంజనీరింగ్ పరిశ్రమల సమాఖ్య హర్షం

మొన్నటి కేంద్ర బడ్జెట్ గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చిన తొలి బడ్జెట్ అని, ఉద్యోగావకాశాల కల్పనకు, వ్యవసాయ, పారిశ్రామికోత్పత్తికి ప్రత్యేకించి లఘు పరిశ్రమల రంగంలో పెంపొందించడానికి యత్నించి తలపెట్టారని, ఇంజనీరింగ్ పరిశ్రమల సమాఖ్య మొన్న హర్షం ప్రకటించింది.

అయితే దరల పెరుగుదలను అరికట్టడానికి అత్యంతావశ్యకమైన చొరవ బడ్జెట్‌లో వ్యక్తం కాలేదని ఆ ప్రకటన వ్యాఖ్యానించింది

భారత దేశంలో పత్రికల బాధ్యత

శ్రీ అద్వానీ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 20— పత్రికలకు సంబంధించి పెద్ద పర్చియాలు గైకొనే ముందు ప్రభుత్వం పత్రికలకు సంబంధించిన అన్ని సంస్థలను సంప్రదించే విధానం అమలుపరిస్తుందని సమాచార శాఖమంత్రి శ్రీ ఎల్. కె అద్వానీ నిన్న ఇక్కడ తెలియజేశారు.

అఖిల భారత పత్రికా సంపాదకుల సమస్య స్థాయీ సంఘం సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ ప్రెస్ కౌన్సిల్‌ను పునర్నిర్మించడం గురించి ఇప్పటికే వివిధ పత్రికా సంస్థలతో సంప్రతించినట్టు చెప్పారు.

ఇండియాలో పత్రికలకు ఎంతో బాధ్యత వుందని, విధానాలను నిర్ణయించడంలో అది నిర్మాణాత్మకమైన పాత్ర వహించగలదని ఆయన అన్నారు.

పత్రికలపై పలుకుబడిని ఉపయోగించడానికి ప్రభుత్వం ఎట్టి అధికారాలను వినియోగించరాదనేది తన విధానమని శ్రీ అద్వానీ అన్నారు.

ఇదే విధంగా చెల్లించవలసిన పన్ను మొత్తాన్ని నిర్ణయించడానికి కూడా ఈ నిబంధన కొత్త విధానాన్ని ప్రతిపాదిస్తున్నది. దీన్నిబట్టి మొత్తం ఆదాయం పది వేల రూపాయలకు ఎక్కువ మొత్తంలో నైనా మించివుంటే పన్ను రేట్ల క్రమం అనుసరించి చెల్లించవలసిన అవసరం లేదని ఈ నిబంధన స్పష్టం చేస్తున్నది.

చిన్నతరహా రాబడిపన్నుదారుకు కొత్త బడ్జెట్‌లో కల్గిన వెసులుబాటు

న్యూఢిల్లీ, జూన్ 20 — ఆదాయం పన్ను మినహాయింపు పరిమితిని వ్యక్తులు, అవిభక్త హిందూ కుటుంబాల విషయంలో పరిమితి వేలనుంచి పదివేల రూపాయలకు పెంచారని తన బడ్జెట్ ప్రతిపాదనలలో కేంద్ర ప్రభుత్వం సూచించింది

అయితే ఈ కొత్త ప్రతిపాదన ప్రకారం పన్ను రేట్ల క్రమంలో మార్పు రాదోయి పన్ను పన్నదగిన పరిమితి వేల రూపాయల పరిమితివరకు ఇప్పుడున్న రేటు పద్ధతిలో కూడా ఎ విధమైన మార్పు వుండబోదు. కాని ఈ బడ్జెట్ ప్రతిపాదన ఆదాయం పన్ను చట్టంలో ఒక కొత్త నిబంధనను చేర్చాలని సూచిస్తున్నది. ఆదాయం పన్ను చెల్లింపుదారుని పరిధిలో పన్ను విధించదగిన రాబడి మొత్తం పది వేల రూపాయలకు మించకపోతే వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాల విషయంలో ఆదాయం పన్ను చెల్లించవలసిన అవసరం లేదని ఈ నిబంధన స్పష్టం చేస్తున్నది.

ఇప్పటివరకు పదివేల రూపాయలకు మించి వున్న మొత్తం ఆదాయంలో 70 శాతంతో సమానమైన మొత్తం — ఈ రెండింటిలో ఏది తక్కువగావుంటే ఆ మొత్తాన్ని పన్నుగా పరిగణించవలసి వుంటుంది. ఈ విషయాన్ని దిగువ పట్టిక ద్వారా గ్రహించవచ్చు

మొత్తం ఆదాయం	రేట్ల క్రమం ప్రకారం రాబడి పన్ను	70 శాతం ప్రకారం పన్ను
1	2	3
రూపాయలు	రూపాయలు	రూపాయలు
10 100	315	70
10.200	330	140
10 300	345	210
10.400	360	280
10 500	375	250
10 540	381	378
10 550	383	385

ఈ పైన పేర్కొన్న పట్టిక ప్రకారం ఒక విషయం స్పష్టమవుతుంది. అదేమిటంటే మొత్తం ఆదాయం 10,540 రూపాయలు వున్నప్పుడు 70 శాతం దొప్పున లెక్కించే పన్ను మొత్తం పన్ను రేట్ల క్రమం ప్రకారం చెల్లించవలసిన మొత్తం కంటె తక్కువగా వుంటుంది అదేవిధంగా మొత్తం ఆదాయం 10 550 రూపాయలు వున్నప్పుడు 70 శాతం చొప్పున లెక్కించే పన్ను మొత్తం కంటె పన్ను రేట్ల క్రమం ప్రకారం చెల్లించవలసిన మొత్తం తక్కువగా వుంటుంది. అందుచేత మొత్తం ఆదాయం 10.640 రూపాయలకు మించి వున్నప్పుడు ఆ వ్యక్తి విషయంలో 70 శాతం దొప్పున పన్ను లెక్కకట్టాలని నిబంధన వర్తించబోదు.

కాగా, ఒకడు, అంతకంటె ఎక్కువ మంది స్వంత జీవనాధారంగల సభ్యులను కలిగివున్న హిందూ అవిభక్త కుటుంబాల విషయంలో 10,690 రూపాయలకు మించి ఆదాయం వున్నప్పుడు 70 శాతం చొప్పున పన్ను మదింపు చేయాలనే నిబంధన వర్తించబోదు.

దొంగలను పట్టడానికి న్యూయార్క్ పోలీసుల అపూర్వ వ్యూహం

న్యూయార్క్, జూన్ 20 — దొంగలను పట్టుకోవడానికై న్యూయార్క్ పోలీసులు అపూర్వమైన పద్ధతి అనుసరించినట్టు వెల్లడైనది.

న్యూయార్క్ నగర శివార్లలో రిచ్‌మాండ్‌హిల్‌లోని ఒక ప్రాంతమైన వీధిలో పోలీసులు ఒక "వ్యాపార సంస్థను" ఏర్పాటుచేశారు. దొంగ సొత్తు కొనడం ఆ సంస్థ వ్యాపారం. అసలు విషయం తెలియక ఎందరో దొంగలు వలలో చిక్కుపడ్డారు.

అది దొంగ సొత్తుకొనే సంస్థే అని భ్రమపడిన దొంగలు తాము దొంగిలించిన అనేక రకాల వస్తువులను ఆ సంస్థకు విక్రయించారు.

గత ఆరు నెలల కాలంలో రెండు కొత్త మోటారు కార్లు, వివిధ రకాల తుపాకులు, లారీలోపాలు పర్నిచర్, సాంఘిక సంక్షేమ శాఖ విడుదలకు జారీ చేసిన పెన్షన్లకైనా చెక్కులు, అనేక ఇతర వస్తువులు ఆ సంస్థ చేతుల్లో పడ్డాయి.

ఆ భవనమంతటా ఎలక్ట్రానిక్ పరికరాలు అమర్చారు. లావాదేవీ లన్నీ సినిమా తీశారు.

రెండు మోటారు కార్లను 250 డాలర్ల వంతున కొన్నారు. రెండు వజ్రాలు లక్షల డాలర్ల చెక్కులను 10 శాతం చెల్లించికొన్నారు. మొత్తం ఎడు వజ్రాలు లక్షల డాలర్ల దొంగసొత్తును 65 వేల డాలర్లకు కొన్నారు.

గత గురువారంనాడు ఈ నాటకం ముగిసింది.

గత వారాంతం నుంచి చేతిలో డబ్బు లేదు అని చెప్పి దొంగ సొత్తు తెచ్చినవారికి పోలీసులు ప్రోనోట్లు ఇచ్చి గురువారంనాడు వచ్చి డబ్బు తీసుకు పొమ్మన్నారు.

గురువారంనాడు ఇద్దరు పోర్టల్ ఉద్యోగులు, ఆరుగురు స్త్రీలతో సహా 39 మంది డబ్బు తీసుకుపోదామని ఉత్సాహంగా కార్యాలయంలోకి వెళ్ళారు. బయటికి సంకెళ్ళతో వచ్చారు. ఈ యత్నంవల్ల మొత్తం 73 మందికి శిక్షలు పడ్డాయి. మరి ఎలుపురిపై వారంట్లు జారీ అయినవి.

లావోస్ ప్రధానితో చైనా నాయకుల చర్చలు

టోక్యో, జూన్ 20 — లావోస్ ప్రధాని కేసోన్ ఫామ్ విహాన్ నిన్న పీకింగ్‌లో చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు హువాకో-ఫెంగ్‌తో స్నేహపూరిత వాతావరణంలో చర్చలు జరిపినట్లు అధికారిక న్యూహా వార్తా సంస్థ తెలియజేసింది

అంతకు ముందు కేసోన్ చైనా సీనియర్ ఉప ప్రధాని తీనీ-సీన్‌తో చర్చలు జరిపారు.

సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయము, ప్రజాపనుల శాఖ (రహదారులు-భవనములు) ఏలూరు.

సవరణ నెం. 1

చిట్ టెండరు నోటీసు

నెం. 7/77-78 ది 26-6-77

చిట్ టెండరు నోటీసు నెం. 7/77-78 నందుగల ఈ దిగువ పనికి టెండర్లు రద్దు పరచడమయినది.

పనుల నెం : 2. పనియొక్క పేరు : విజయవాడ — పత్తువల్లిరోడ్డు (వయా నిన్నపేట)లో కి. మి. 49.00 నుండి కి. మీ. 54 00 వరకు గల రోడ్డును అభివృద్ధి పరచుట.

(సం) జి. ఆల్బర్ట్,
సూపరింటెండింగుఇంజనీరు (ఆర్ అండ్ బి)
ఏలూరు సర్కిలు, ఏలూరు.

వర్గీకృత ప్రకటనలు

ఫలితములు

పవ్వగిరిప్రేడక్సు.
రిజిష్టర్డు నెం. 557.

దావరాయిపేట, రాజమండ్రి-3.

1. తక్రపాణి. 2. కృష్ణవేణి. 3. అర్ధరాత్రి. 4. రాజగురువు. 5. అమ్మాయి పెళ్ళి. 6. పతి సులోచన. 7. అత్రిపటికాపురం. 8. జ్వాలా దివ్య రహస్యం

కావలెను

లయన్సు కాన్వెంటు స్కూలులో ఉపాధ్యాయినిగా పనిచేయుటకు శ్రీ అభ్యర్థులు ఈక్రింది విద్యార్హతలు కలిగి పత్రికా ప్రకటనలో కోరుచున్నాము. (వివరములతో) లయన్స్ డా॥ కె. విశ్వనాథం చైర్మన్, లయన్సు కాన్వెంటు స్కూలు కమిటీ, పలాస-532221.

ప్రకటన

మా కక్షిదారులు అయిన గుడివాడ కావూరినుండు అల్లూరి బాబూరాజేంద్రప్రసాద్ వారి భార్య అన్నపూర్ణమ్మ గార్ల పేర్లను పోలకొండ గ్రామంలోని R. S. NO. 578/1. యు 4-16 పెద్దలకు పెదుపెట్టగా ది. 4.7.66లో పుట్టబడిన రెండు క్రియ దస్తావేజులు ఇటీవల పోయినవి. పదిరు టూమిని మా క్లయింట్లు విక్రయించుకొనుచున్నారు. అందువలన పదిరు రెండు క్రియ దస్తావేజులు దొరికిన వారు మా క్లయింట్ల తరపున వారం రోజులలో నాకు పంపినచో తగిన బహుమానము ఇవ్వబడును

మోటూరి వెంకటేశ్వరరావు
అడ్వోకేట్, గుడివాడ

పోయినది

కృష్ణా డి॥ గన్నవరం తా॥ పెనుమెత్స గ్రామ కావురస్థుడు దండిమూడి సూర్యప్రకాశరావుగారి కుమార్తె వెంకట సత్యారావు తెలియజేయునది—

గన్నవరం తా॥ కూడేరు గ్రామ కావు రస్థుడు ఓలేటి పాంకయ్యగారి ద్వితీయ కుమారుడు శరలింగాచార్యులుగాడు. 1974 వ సం॥ నా పేర బ్రాయించియిచ్చిన రు. 6000 00 లు ప్రాంఇరీ నోటు కూడేరు వెళ్ళినచ్చుచుండగా దారిలో పోయినది. అది ఎవరికైననూ దొరికినచో నాకు తెచ్చి యిచ్చిన వారికి తగిన బహుమానము ఇవ్వబడునని తెలియజేయుచున్నాను.

ఇట్లు,
డి. వి. మల్లారావు

ది 20-6-1977
పెనుమెత్స

సీల్డు టెండరు నోటీసు

గ్రామ పంచాయతి కార్యాలయము,
మిర్యాలగూడెము

ఆర్. ఓ. పి. నెం. ఎ/659/గ్రా.పం.మి/77
తేది 16-6-1977

వల్లపుగొండిపల్లి, మిర్యాలగూడ గ్రామ పంచాయతికి ఈ క్రింది ఎ, బి. ప్రైవేటు బోర్డర్ పైపులు సప్లై చేయుటకుగాను సీల్డు టెండర్లు తేది 27-6-1977 సాయంత్రము 4.00 గం. లకు ఈ దిగువ పంక్తము చేసిన అధికారిచే స్వీకరించబడి అదే రోజున సాయంత్రము 4.30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరవబడును

ఎ. సి. బోర్డర్ సప్లై పైపులు పైపులు. 3" × 6" = 1 00' కొలతతో కలిపి.

పంచాయతీ అధ్యక్షుడు
గ్రామ పంచాయతి మిర్యాలగూడెము

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

[50] ఫారం S. T. U.
స్కీము నెం. 498/77

(ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల రూల్సు 1964 యొక్క 315 వ రూలు)

సమర్థవంతమైన, యుక్తమైన, లాభసాటియైన, పర్యవసానవద్ధతులలో సమన్వయీకృతమైన రోడ్డు రవాణా సర్వీసు కలుగజేసే ప్రయోజనం దృష్ట్యా ప్రజా ప్రయోజనాలకు అవసరమైనట్లుగా ఈ క్రింది షెడ్యూలు I లో తెలియజేయబడిన ఏరియా/రూటుకు సంబంధించిన రోడ్డు ట్రాన్స్‌పోర్టు సర్వీసును ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ నడిపి నిర్వహించాలని రాష్ట్ర రవాణా సంస్థ అభిప్రాయ పడుతున్నది.

షెడ్యూలు II క్రింద తెలియజేయబడినట్లుగా ఇందు నిమిత్తం రాష్ట్ర రవాణా సంస్థ ఒక పథకాన్ని తయారు చేసింది. ప్రజలకు తెలియజేసేందుకు వీలుగా 1939 మోటారు వాహనాల చట్టం సెక్షన్ 68-ఏ లో కోరినట్లుగా ఈ పథకాన్ని ఈ క్రింద తెలియపరచబడినది.

షెడ్యూల్ I

1. సంకల్పించిన స్కీముకు సంబంధించిన ఏరియా లేక రూటు — కోరట్ల - వేములవాడ

షెడ్యూలు II

1. రూటు (బయలుదేరు కేంద్రం మరియు టెర్మినస్ మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు)	కోరట్ల — వేములవాడ (వయా) యూకిన్ పూర్, వరికొండ, దుమ్మపేట, ఇప్పలపల్లి, కల్లికోట, దుద్రంగి, లింగంపేట, మల్లియల్, మర్రిగూడ మరియు మద్దిపల్లి (61 కి. మీ)
2. ఏరియా (బయలుదేరు కేంద్రాలు మరియు టెర్మినస్, మధ్యగల ముఖ్యమైన స్టేషన్లు మరియు రూటు పొడవు)	—
3. పట్టణ సర్వీసా లేక మొఫసిల్ సర్వీసా లేక రెండూనా.	మొఫసిల్ సర్వీస — స్టేజి కారేజి
4. పూర్తిగా లేదా పాక్షికంగాగాని లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులు గాని మినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ఒక్కొక్క రూటులో నడపదలచిన గరిష్ట మరియు కనిష్ట వాహనాల సంఖ్య.	దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా ఉద్దేశించబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజికారేజి పర్మిట్లు కలిగివున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశించబడిన రూటులో స్టేజి కారేజి పర్మిట్లు కలిగివున్న ఇతర వ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన బస్సులు నడుపుటకు ఉద్దేశించబడినది.
(ఎ) గరిష్ట సంఖ్య (బి) కనిష్ట సంఖ్య (సి) టైపు (డి) కెపాసిటి	2 1 పెలూన్ 39-60 సీటింగ్ కెపాసిటీ.
5. పూర్తిగా లేదా పాక్షికంగాగాని లేదా ఇతరత్రా ఇతర వ్యక్తులుగానిమినహాయింపులతో రాష్ట్ర రవాణా సంస్థ ప్రతి రూటులోను నడపదలచిన గరిష్ట మరియు కనిష్ట ట్రిప్పుల సంఖ్య	దిగువ తెలియపర్చబడిన నోటులో పేర్కొనబడినది మినహా ఉద్దేశించబడిన రూటులో పూర్తిగా లేదా పాక్షికంగా ఓవర్ లాపింగ్ అయిన రూట్లలో స్టేజికారేజి పర్మిట్లు కలిగివున్న అట్టి ఇతర వ్యక్తులతో కలుపుకొని ఉద్దేశించబడిన రూటులో స్టేజికారేజి పర్మిట్లు కలిగివున్న ఇతర వ్యక్తులు పూర్తి మినహాయింపులతో దిగువ తెలియపర్చబడిన రౌండ్ ట్రిప్పులు నడుపుటకు సంకల్పించబడినది. గరిష్ట సంఖ్య: 4 కనిష్ట సంఖ్య: 2
6. ప్రత్యేక సందర్భాలలో సమకూర్చుటానికి వీలుగా మరి సర్వీసు నిర్వహణలో రిజర్వులో ఉంచ సంకల్పించబడిన వాహనాల సంఖ్య	ప్రాంతంలో షెడ్యూలు సర్వీసులలో నిర్వహించుటకు కావలసిన మొత్తం సంఖ్యలో 12½% రిజర్వుగా వుంచబడును.
7. వాహనాలకు హౌసింగ్, నిర్వహణ, మరియు మరమ్మతులకు చేయదలచిన ఏర్పాట్లు.	ప్రస్తుతం వున్న మరియు ఉద్దేశించబడిన ఎ.పి.ఎస్. ఆర్ టి.సి. డిపోలు హౌసింగ్ నిర్వహణ మరియు వాహనాల మరమ్మతు సౌకర్యాలను సమకూరుస్తాయి.
8. ప్రయాణీకుల సౌకర్యానికి సౌఖ్యానికి చేయదలచిన ఏర్పాట్లు.	ముఖ్యమైన ట్రాఫిక్ కేంద్రాల వద్ద బస్ స్టేషన్లు మరియు దారిప్రక్కన షెల్టర్లు నిర్మించాలని సంకల్పించబడినది దీనికి అనుసంగా వేసవి కాలంలో ముఖ్యమైన ప్రదేశాలలో మంచి నీటి సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి సంకల్పించబడినది
9. రూటులో సర్వీసులకు సంబంధించిన టైంటేబుల్స్ జాబితాను ప్రదర్శించ సంకల్పించిన స్థానాలు మరియు హోటళ్లకు చేయదలచిన ఏర్పాట్లు.	బస్ స్టేషన్లు నిర్మించాలని సంకల్పించిన అన్ని ప్రధాన ట్రాఫిక్ కేంద్రాల వద్ద టైము టేబుల్ బోర్డులు ప్రదర్శించబడతాయి.
10. ప్రయాణీకులు అడగడం గా పాసా గ్రిని తీసుకువెళ్ళడానికి అనుమతించాలని సంకల్పించబడిందా?	ప్రయాణీకులను మరియు వారి వ్యక్తిగత లగేజికి అడగడం గా వార్తా పత్రికల పార్శిళ్ళ వ్యక్తులు వెంటరాని పార్శిళ్ళ మరియు పోస్టలు మెయిల్ సంచులు అనుమతించబడితాయి.
11. రాష్ట్ర రవాణా సంస్థ సమర్పించాలని అభిలషించే ఏ ఇతర సమాచారమైనా	

(సం) ఆర్. ప్రభాకరరావు.
హోదా: జనరల్ మేనేజర్.
ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్,
(రాష్ట్ర రవాణా సంస్థ)

మద్రాసు
హైదరాబాదు
2-6-1977

నోటు : ప్రతిపాదించిన రూటులో 8 కిలోమీటర్ల దూరం మించకుండా దాటిపోవు నట్టి అన్ని రూటు లేదా రూట్లలో ఎస్టింతం స్టేజి కారేజి పర్మిట్లు కలిగివున్న వారికి ఈ స్కీము వర్తించదు

టెండరు నోటీసు

శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానము

అన్నపురెడ్డిపల్లి, కొత్తగూడెం తా॥ ఖమ్మం జి॥

పి. డబ్ల్యు. డి., జిల్లాపరిషత్ కాంట్రాక్టర్ల నుండి ఈ క్రింది పనులకు దేవస్థాన కార్యనిర్వహణాధికారి గారిచే 1-7-1977 వ తేదీన మధ్యాహ్నం 3.00 గం॥ వరకు సీలువేసిన టెండర్లు అందుకొనండి. అదేరోజు సా॥ 4.00 గం॥కు తెరువబడును. టెండరుషెడ్యూళ్ళు దేవస్థాన కార్యాలయములో 26-6 77 నుండి 30-6-77 సా॥ 4.00 గంట వరకు కొనుగోలు చేసుకొనవచ్చును. ఎరిక్షనార్థం స్థానులు దేవస్థాన కార్యాలయములో లభించును.

పనుల నెం.	పని పేరు	ధరావతు సొమ్ము	పని పూర్తి చేయు కాలపరిమితి	టెండరు షెడ్యూలు ఖరీదు	కాంట్రాక్టు స్వభావము
1	2	3	4	5	6
1.	శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ వారి ట్వీన్ కాటేజి నిర్మాణము	1972-00	6 మాసములు	15-00	L. S.
2.	శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట వారి సింగిరి కాటేజ నిర్మాణము	950-00	"	10-00	L. S.
3.	ప్రాకార సుందర నిర్మాణము (ట్రాలిస్సు పని)	2297-00	"	15 00	L. S.

ధరావతు సొమ్మును నాగార్జున గ్రామీణ బ్యాంకి అన్నపురెడ్డిపల్లి లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పట్టుపల్లిలలోని దేవస్థానం అకౌంటుకు జమచేసి అట్టి రశీదు టెండరు వెంట దాఖలు చేయవలెను.

ఈ క్రింది సంతకములవారు ఎట్టి కారణములు తెలుపక ఏ టెండరునైనా పూర్తిగా లేక పాక్షికంగా అంగీకరించుటకు లేక ఏదైనా లేక అన్ని టెండర్లను నిరాకరించుటకు హక్కు రిజర్వు చేసుకొని యున్నారు

పోస్టుద్వారా — 2.50 ఎంపినవారికి పోస్టుద్వారా టెండరు షెడ్యూళ్ళు పంపబడును.

సం/-
కె. శేషారామారావు B.A.,
కార్యనిర్వహణాధికారి.

బలహీన వర్గాలవారికి కోటికి పైగా ఋణాలు

మహబూబ్‌నగర్‌లో గవర్నరుచే ప్రదానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మహబూబ్‌నగర్, జూన్ 20—ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీ ఇటీవల ఆర్థిక సహాయ పథకం క్రింద మహబూబ్‌నగర్ జిల్లాలోని 6,095 మంది బలహీనవర్గాల వారికి 1 03 78 000 రూపాయల ఋణాలను పంచారు.

స్థానిక టౌన్‌హాలులో ఏర్పాటు చేసిన సభలో ఈ సందర్భంగా గవర్నరు ప్రసంగిస్తూ ఋణాలను సద్వినియోగం చేసుకొని లాభంపొంది వడ్డీతో సహా సకాలంలో తిరిగి చెల్లించవలెనని సూచించారు.

